# పెన్ పవర్

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 33 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : తాడేపల్లిగూడెం సోమవారం 15 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 33 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM MON 15 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


## ఆస్ట్రేలియాలోని బాండీ బీచ్ లో కాల్పులు...

# 12 మంది మృతి



- ఆస్ట్రేలియాలోని బాండీ బీచ్‌లో ఘోర ఉగ్రదాడి
- యూదుల హనుక్కా పండుగ వేడుకలే లక్ష్యంగా కాల్పులు
- ఒక ఉగ్రవాదితో సహా 12 మంది మృతి, 29 మందికి గాయాలు
- ఘటనను తీవ్రంగా ఖండించిన భారత ప్రధాని నరేంద్ర మోదీ
- ఇది ఉగ్రవాద చర్యేనని ప్రకటించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం





పెన్ పవర్ డెస్క్:ఆస్ట్రేలియాలోని సిడ్నీలో కాల్పుల కలకలం రేగింది. ప్రపంచ ప్రఖ్యాత పర్యాటక ప్రాంతమైన బాండీ బీచ్‌లో ఆదివారం సాయంత్రం జరిగిన ఈ ఘటనలో కనీసం 12 మంది మరణించారు. ఈ ఘటనతో అప్రమత్తమైన పోలీసులు, భారీ భద్రతను ఏర్పాటు చేసి ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రజలు అటువైపు రావొద్దని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. స్థానిక కాలమానం ప్రకారం ఆదివారం సాయంత్రం 6:45 గంటల సమయంలో బాండీ బీచ్‌లో పలువురిపై కాల్పులు జరిగాయని సమాచారం అందడంతో న్యూ సౌత్ వేల్స్ అంబులెన్స్ సిబ్బంది

వివరాలు 2లో..

## బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా

# నితిన్ నబీన్



- బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నితిన్ నబీన్ నియామకం
- నియామకాన్ని ఖరారు చేసిన బీజేపీ పార్లమెంటరీ బోర్డు
- ప్రస్తుతం బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నితిన్
- వెంటనే నియామకం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసిన పార్టీ

వివరాలు 2లో..

## నారా బ్రహ్మణికి ప్రతిష్ఠాత్మక అవార్డు..

# భర్తగా గర్విస్తున్నానంటూ మంత్రి లోకేశ్ ప్రశంసలు



- నారా బ్రహ్మణికి 'మోస్ట్ పవర్‌ఫుల్ ఉమెన్ ఇన్ బిజినెస్' అవార్డు
- ప్రముఖ మ్యాగజైన్ 'బిజినెస్ టుడే' నుంచి ప్రతిష్ఠాత్మక పురస్కారం
- హెరిటేజ్ ఫుడ్స్ అభివృద్ధిలో కీలక పాత్రకు గాను ఈ గుర్తింపు
- భార్య విజయంపై గర్వంగా ఉందంటూ మంత్రి నారా లోకేశ్ ట్వీట్

పెన్ పవర్ డెస్క్:ఏపీ మంత్రి నారా లోకేశ్ అర్ధాంగి, హెరిటేజ్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రహ్మణి అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. ప్రముఖ వ్యాపార మ్యాగజైన్ 'బిజినెస్ టుడే' ఏటా ప్రకటించే 'మోస్ట్ పవర్‌ఫుల్ ఉమెన్ ఇన్ బిజినెస్' పురస్కారం ఆమెను వరించింది. వ్యాపార రంగంలో మహిళల నాయకత్వ పటిమను, సంస్థల అభివృద్ధిలో

వివరాలు 2లో..

## రాజకీయాల్లో ప్రత్యక్ష

# పోటీకి ఆసక్తి లేదు

- ఎన్నికల్లో పోటీ చేయడంపై నాగబాబు స్పందన
- ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయనని ప్రకటించిన నాగబాబు
- శ్రీకాకుళం నుంచి పోటీ చేస్తారనే ప్రచారానికి తెరదించిన జనసేన నేత
- పార్టీ కార్యకర్తగా ఉండటమే సంతృప్తినిస్తుందన్న మెగా బ్రదర్
- ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్న నాగబాబు
- ఐదారేళ్ల తర్వాత ఏం జరుగుతుందో చెప్పలేనని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నాగేంద్ర బాబు (నాగబాబు) ప్రత్యక్ష రాజకీయాలపై కీలక ప్రకటన చేశారు. తనకు ఎన్నికల్లో పోటీ చేసే ఉద్దేశం లేదని, పార్టీ కార్యకర్తగా ఉండటంలోనే ఎక్కువ సంతృప్తి ఉందని స్పష్టం చేశారు. ఇటీవల ఉత్తరాంధ్రపై దృష్టి సారించిన ఆయన, శ్రీకాకుళంలో పార్టీ నేతలతో సమావేశమైన సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. గత కొంతకాలంగా నాగబాబు శ్రీకాకుళంలో తరచూ పర్యటిస్తుండటంతో, ఆయన అక్కడి నుంచి ఎంపీగా పోటీ చేసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ సోషల్ మీడియాలో ప్రచారం ఊపందుకుంది. ఈ ఊహాగానాలకు తెరదించేందుకే ఆయన తన నిర్ణయాన్ని ప్రకటించారు. "నాకు ఎమ్మెల్యేగా పోటీ చేయాలనుకుంటే గత ఎన్నికల్లోనే చేసేవాడిని. వచ్చే ఎన్నికల వరకు ఎందుకు ఆగాలి? ఐదారేళ్ల తర్వాత ఏం జరుగుతుందో ఇప్పుడే ఎలా చెబుతాం?" అని నాగబాబు అన్నారు. జనసేన ప్రధాన కార్యదర్శి కంటే పార్టీ కార్యకర్తగా పిలిపించుకోవడమే తనకు ఇష్టమని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం నాగబాబు ఎమ్మెల్సీగా సేవలు అందిస్తున్నారు.

వివరాలు 2లో..

## ప్రధాని మోదీ, అమిత్ షాలను

# ప్రజలు నమ్మడం లేదు



పెన్ పవర్ డెస్క్:బీజేపీ పై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీ తీవ్ర విమర్శలు చేశారు. ఓట్ చోరీతోనే బీజేపీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఎన్నికల్లో ఓడిపోయినందుకు బాధపడాల్సిన అవసరం లేదు..బీజేపీ ఓట్ చోరీతో గెలించిందని దేశం మొత్తానికి తెలుసన్నారు. దమ్ముంటే న్యాయంగా ఎన్నికలలో పోరాడాలని ప్రధాని మోదీ, అమిత్ షాకు సవాల్ విసిరారు. ఆదివారం (డిసెంబర్ 14) ఢిల్లీలో జరిగిన ఓట్ చోర్, గద్దీ చోడ్ ర్యాలీలో పాల్గొన్న ప్రియాంకగాంధీ.. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఓట్ చోరీతో మోదీ, అమిత్ షాలను ప్రజలు

వివరాలు 2లో..

## అనకాపల్లిలో 3 వేల ఎకరాల్లో బార్క్ భారీ క్యాంపస్...

# అణు పరిశోధనలకు కీలక కేంద్రంగా ఏపీ

- అనకాపల్లి జిల్లాలో బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ భారీ క్యాంపస్
- దాదాపు 3,000 ఎకరాల్లో పరిశోధన-అభివృద్ధి కేంద్రం
- ప్రాజెక్టు కోసం అటవీ భూముల బదలాయింపునకు సూత్రప్రాయ ఆమోదం
- అధునాతన రియాక్టర్ టెక్నాలజీలను బలోపేతం చేయడమే లక్ష్యం

వివరాలు 2లో..



# జగన్ పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తం

- వైసీపీ అధినేత జగన్‌పై మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు
- జగన్ హయాంలో ఏపీ అభివృద్ధి అస్తవ్యస్తంగా మారిందని ఆరోపణ
- రాప్తాడు నియోజకవర్గంలో చెరువుకు జలహారతి ఇచ్చిన సునీత
- చంద్రబాబు పాలనలోనే గ్రామాలకు నీళ్లు అందుతున్నాయని వెల్లడి
- ప్రస్తుత పాలనతోనే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని వ్యాఖ్య

పెన్ పవర్ డెస్క్:మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల

వివరాలు 2లో..





# బాపట్ల జిల్లాలో క్రైమ్ సీన్... భార్యను చంపి బైక్ పై పీఎస్ కు తీసుకొచ్చాడు!

- స్వెట్టర్ లేస్తో గొంతు బిగించి హత్య చేసిన భర్త
- బైక్పై శవాన్ని తీసుకెళ్లి పోలీసు స్టేషన్లో లొంగుబాటు
- పల్నాడు జిల్లా రొంపిచర్లలో దారుణం

పెన్ పవర్ డెస్క్:బాపట్ల జిల్లాలో అత్యంత దారుణమైన ఘటన చోటుచేసుకుంది. భార్యను గొంతు నులిమి హత్య చేసిన ఓ వ్యక్తి, ఆమె మృతదేహాన్ని బైక్‌పై తీసుకొచ్చి నేరుగా పోలీస్ స్టేషన్‌లో లొంగిపోయాడు. ఈ అమానుష ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం ఏల్చూరుకు చెందిన వెంకటేశ్వర్లు, పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం మాచవరానికి చెందిన మహాలక్ష్మి (28) కొన్నేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. అయితే, గత కొంతకాలంగా వీరి మధ్య విభేదాలు తలెత్తడంతో మహాలక్ష్మి భర్త నుంచి విడిపోయి పుట్టింట్లో ఉంటోంది. ఈ క్రమంలో ఆదివారం నాడు వెంకటేశ్వర్లు మాచవరం వెళ్లి మహాలక్ష్మిని కలిశాడు. ఆమెకు సంబంధించిన బంగారం తిరిగి ఇచ్చేస్తానని నమ్మించి గ్రామ శివారు ప్రాంతానికి తీసుకెళ్లాడు.

వివరాలు 2లో..

# ఏఐలో భారత్ హవా.. ప్రపంచంలో మూడో స్థానం

- స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ గ్లోబల్ ఏఐ వైబ్రెన్సీ టూల్ వెల్లడి
- అగ్రస్థానంలో అమెరికా, రెండో స్థానంలో చైనా
- యూకే, జపాన్, జర్మనీ వంటి దేశాలను అధిగమించిన ఇండియా
- టాలెంట్ విభాగంలో భారత్‌కు టాప్-3లో చోటు

పెన్ పవర్ డెస్క్:ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ తన సత్తా చాటుతోంది. ప్రపం చంలోనే అత్యంత పోటీతత్వ మున్న దేశాల జాబితాలో భారత్ మూడో స్థానంలో నిలిచింది. అమెరి కాకు చెందిన ప్రతిష్ఠాత్మక స్టాన్‌ఫర్డ్

వివరాలు 2లో..



## అక్కడ మోదీ వ్యతిరేక నినాదాలతో

# మాకు సంబంధం లేదు



- ఢిల్లీలో కాంగ్రెస్ 'ఓట్ల చోరీ' నిరసన
- ప్రధాని మోదీకి వ్యతిరేకంగా వివాదాస్పద నినాదాలు
- మోదీ సమాధి తవ్వుతాం అంటూ నినాదాలు
- స్లోగన్స్‌తో తమకు సంబంధం లేదని స్పష్టం చేసిన కాంగ్రెస్
- అది బీజేపీ పనేనంటూ ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నేతలు

పెన్ పవర్ డెస్క్:కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో నిర్వహించిన 'ఓట్ల చోరీ' నిరసన కార్యక్రమం తీవ్ర వివాదాస్పదంగా మారింది. ప్రధాని నరేంద్ర మోదీకి

వివరాలు 2లో..

# ఆ నియోజకవర్గ ప్రజలు పవన్ కు రుణపడి ఉంటారు

- ఆత్మకూరు అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన పవన్ కల్యాణ్
- పవన్‌కు నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటారన్న మంత్రి ఆనం
- జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని విమర్శ
- ఉద్యోగుల బకాయిల్లో రూ.12 వేల కోట్లు చెల్లించామన్న ఆనం

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# అక్కడంతే: గెలిచింది టీడీపీ.. అధికారం వైసీపీదా.. ?

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని రెండు కీలక నియోజకవర్గాల్లో వైసిపి మాటే నెగ్గుతోందా? అంటే.. ఔననే అంటున్నారు టీడీపీ నేతలు. రెండు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన నియోజకవర్గాలలో వైసిపి నే ప్రధానంగా ఇంకా చక్రం తిప్పుతోందన్న చర్చ నడుస్తుండడం విశేషం. చిత్తూరు జిల్లాలోని పూతలపట్టు అదేవిధంగా గంగాధర నెల్లూరు ఈ రెండు నియోజకవర్గాలు ఎస్సీ సామాజిక వర్గం పరిధిలో ఉన్నాయి. గత ఎన్నికల్లో పూతలపట్టు నియోజకవర్గం నుంచి మురళీమోహన్ టిడిపి తరపున విజయం దక్కించుకున్నారు.

అదేవిధంగా గంగాధర నెల్లూరు నుంచి థామస్ విజయం సాధించారు. వీరిద్దరూ కొత్త నాయకులు కావడం తొలిసారి విజయం దక్కించుకున్న నేపథ్యంలో వీరుపై పార్టీ చాలా ఆశలు పెట్టుకుంది. వచ్చే ఎన్నికలనాటికి మరింత బలంగా పార్టీని విస్తరించాలని కూడా భావించింది. అయితే ఈ రెండు నియోజకవర్గాల్లో కూడా వైసిపి నాయకులు చక్రం తిప్పుతున్నారు అన్నది రాజకీయంగా వినిపిస్తున్న మాట. పూతలపాటి నియోజకవర్గంలో ఎంఎస్ బాబు గంగాధర నెల్లూరులో మంత్రి నారాయణస్వామి మాటే పై చెయిగా ఉందని తెలుస్తోంది.ముఖ్యంగా అధికారులు క్షేత్రస్థాయి సిబ్బంది కూడా టిడిపి నాయకుల కంటే కూడా వైసిపి నేతలకు ఎక్కువ ప్రాధాన్య ఇస్తున్నారు అన్న చర్చకు వచ్చింది. ఈ విషయంలో పార్టీకి కూడా సమాచారం అందింది. క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలు పర్యటిస్తున్నా ప్రజలతో మమేకమవుతున్నా ఈ పరిస్థితులు ఉండవన్నది తరచుగా చంద్రబాబు చెప్తున్నారు. కానీ ఈ రెండు నియోజకవర్గాల్లో పరిస్థితులు మాత్రం దీనికి భిన్నంగా ఉన్నాయి. వాస్తవానికి గంగాధర్ నెల్లూరులో థామస్ పర్యటిస్తున్నారు.అయితే ఆయన వైసీపీ నాయకులతో కలిసి పని చేస్తుండడం కొన్నాళ్ల కిందట వివాదంగా మారింది. ఇక పూతలపట్టు నియోజకవర్గంలో మురళీమోహన్ కూడా ప్రజల మధ్య ఉంటున్నారు. కానీ, ఇక్కడ కూడా ఎమ్మెస్ బాబు వర్గానికి ఎక్కువ ప్రాధాన్య ఇస్తుండడం ముఖ్యంగా అధికారులు కూడా ఆయన చెప్పినట్టు పనిచేస్తున్నారు అన్న వాదన వినిపిస్తోంది. దీనికి సంబంధించి ఇటీవల జనసేన నాయకులు అభ్యంతరం వ్యక్తం చేయడం విశేషం. టిడిపి నాయకుల పరిస్థితి ఎలా ఉన్నా.. జనసేన చిత్తూరు జిల్లాలో పరిస్థితి బాగోలేదని చెప్పింది.

అధికారులు తమ మాట వినడం లేదని కూడా చెప్పుకు వచ్చారు ఈ పరిస్థితులు మార్చకపోతే వచ్చే ఎన్నికల నాటికి తమ పరిస్థితి మరింత దారుణంగా ఉంటుందని కూడా వారు వెల్లడించడం విశేషం. మరి దీనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు ఏ విధంగా ముందుకు సాగుతారు అన్నది చూడాలి. వాస్తవానికి వైసిపి అధికారం కోల్పోయినప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని కొన్ని నియోజకవర్గాల్లో ఆ పార్టీ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. చంద్రబాబు కూడా హెచ్చరిస్తున్నారు. ఇతర పార్టీల నాయకులతో కలిసి అడుగులు వెయ్యొద్దు అని కూడా చెబుతున్నారు.అయినా కొన్ని కొన్ని నియోజకవర్గాల్లో మాత్రం ఈ పరిస్థితి ఉండడం విశేషం. అయితే దీనికి అధికారంలో ఉన్న టిడిపి నాయకులు చెబుతున్న మాట భిన్నంగా ఉంది. గత ఎన్నికల్లో వైసీపీ నాయకులు కొంత కలిసి వచ్చారని అంతర్గతంగా తమకు హెల్ప్ చేశారని చెబుతున్నారు. మరి దీనిలో ఎంత నిజం ఉంది. ఏంటి అనేది చూడాలి. ఏదేమైనా ప్రస్తుతం పూతలపట్టు, గంగాధర నెల్లూరు నియోజకవర్గాల్లో జరుగుతున్న రాజకీయాలు చర్చనీయాంసంగా మారాయి.

# నారా బ్రహ్మణికి ప్రతిష్ఠాత్మక అవార్డు.. భర్తగా గర్విస్తున్నానంటూ మంత్రి లోకేశ్ ప్రశంసలు

- మొదటి పేజి తరువాయి

వారి పాత్రను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేస్తారు.

హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ విస్తరణ, బ్రాండ్ విలువను పెంచడం, రైతులతో అనుసంధానం కావడం వంటి అంశాల్లో బ్రహ్మణి తనదైన ముద్ర వేశారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటూ, ఆధునిక సాంకేతికతను జోడిస్తూ సంస్థ పురోగతిలో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ కృషికి గుర్తింపుగానే ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు దక్కింది.ఈ విజయంపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా తన భార్యను అభినందిస్తూ పోస్ట్ పెట్టారు. "భర్తగా గర్విస్తున్నాను. మాటల కన్నా పనితోనే సమాధానం చెప్పడం, నిశ్శబ్దంగా సంస్థలను నిర్మించడం బ్రాహ్మణి నాయకత్వ పటిమకు నిదర్శనం" అని ఆయన ప్రశంసించారు.కుటుంబ,

వ్యాపార బాధ్యతలను సమర్థంగా సమన్వయం చేస్తూ నారా బ్రహ్మణి ఎందరో మహిళలకు ఆదర్శంగా నిలుస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ పురస్కారం ఆమె వ్యక్తిగత విజయమే కాకుండా, హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ ప్రతిష్ఠను మరింత ఇనుమడింపజేసింది.

# ఆ నియోజకవర్గ ప్రజలు పవన్ కు రుణపడి ఉంటారు

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఆత్మకూరు నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అడిగిన వెంటనే పవన్ నిధులు మంజూరు చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. ఆదివారం నెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఆనం, కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వివరిస్తూ, గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.ఆత్మకూరు నియోజకవర్గంలోని 10 పంచాయతీ భవనాల నిర్మాణానికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిధులు విడుదల చేశారని మంత్రి తెలిపారు. అలాగే, ఆత్మకూరు ప్రాంతీయ ఆసుపత్రిని 250 పడకలకు విస్తరిస్తున్నామని, భవన నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, కర్నూలులో దేవాదాయశాఖ జోనల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వంపై ఆనం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "జగన్ ప్రభుత్వం

రాష్ట్రాన్ని అవినీతి, అక్రమాలతో అప్పుల్లో ముంచెత్తింది. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోతే పట్టించుకోలేని దుస్థితిని చూశాం. గత ప్రభుత్వం ఉద్యోగులకు రూ.32 వేల కోట్ల బకాయిలు పెడితే, మా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే రూ.12 వేల కోట్లు చెల్లించింది" అని తెలిపారు. రూ.120 కోట్లతో సోమశిల అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. జగన్ మాయలో పడి సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మాట్లాడటం దురదృష్టకరమని ఆనం వ్యాఖ్యానించారు.

# అనకాపల్లిలో 3 వేల ఎకరాల్లో బార్క్ భారీ క్యాంపస్... అణు పరిశోధనలకు కీలక కేంద్రంగా ఏపీ

భారత అణుశక్తి రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశంలో అణు శాస్త్ర పరిశోధనలు, ఆధునిక రియాక్టర్ టెక్నాలజీలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) ఆంధ్రప్రదేశ్‌లో భారీ పరిశోధన, అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. అనకాపల్లి జిల్లాలో సుమారు 3,000 ఎకరాల విస్తీర్ణంలో ఈ కొత్త క్యాంపస్‌ను నిర్మించనున్నారు.ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే 1,200 హెక్టార్లకు పైగా రెవెన్యూ భూమిని సేకరించారు. దీనికి అదనంగా అవసరమైన 148.15 హెక్టార్ల అటవీ భూమిని బదలాయించేందుకు బార్క్ చేసిన ప్రతిపాదనకు కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ పరిధిలోని నిపుణుల కమిటీ ఇటీవల సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. ప్రాజెక్టు ప్రణాళికలో ఈ అటవీ భూమి అత్యంత కీలకం కావడంతో, ఈ అనుమతితో పనులకు తొలి అడ్డంకి తొలగిపోయింది.దేశీయంగా అణు ఆవిష్కరణలు, స్వచ్ఛ ఇంధన వనరులపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. అణు పరిశోధనలు, రియాక్టర్ల అభివృద్ధి, నూతన ఇంధన సాంకేతికతలలో బార్క్ విస్తరిస్తున్న పాత్రకు ఈ కొత్త క్యాంపస్ ఊతమిస్తుందని అధికారులు భావిస్తున్నారు.ఇప్పటికే

భారత్ స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల (SMRs) డిజైన్, అభివృద్ధి పనులను బార్క్ ప్రారంభించిందని కేంద్రం ఈ మధ్యే పార్లమెంటుకు తెలియజేసింది. మరోవైపు, రష్యాకు చెందిన రోసటామ్‌తో కలిసి చిన్న, పెద్ద అణు విద్యుత్ ప్రాజెక్టులపై సహకారం కోసం భారత అణుశక్తి విభాగం చర్చలు జరుపుతోంది.

# బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్

భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో కీలక నియామకం జరిగింది. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా బీహార్ మంత్రి నితిన్ నబీన్‌ను నియమిస్తూ బీజేపీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పార్టీ ఆదివారం అధికారికంగా ప్రకటించింది.ఈ మేరకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్ ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీ పార్లమెంటరీ బోర్డు ఈ నియామకానికి ఆమోదం తెలిపిందని ఆయన పేర్కొన్నారు. "బీజేపీ పార్లమెంటరీ బోర్డు, బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న నితిన్ నబీన్‌ను పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించింది" అని ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

45 ఏళ్ల నితిన్ నబీన్ ప్రస్తుతం బీహార్ ప్రభుత్వంలో మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇప్పుడు ఆయనకు జాతీయ స్థాయిలో పార్టీ బాధ్యతలు అప్పగించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ సంస్థాగత వ్యవహారాల్లో ఈ నియామకం ముఖ్యమైనదిగా భావిస్తున్నారు.

ఇప్పటివరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా కేంద్రమంత్రి జేపీ నడ్డా కొనసాగిన సంగతి తెలిసిందే.

# ప్రధాని మోదీ, అమిత్ షాలను ప్రజలు నమ్మడం లేదు

- మొదటి పేజి తరువాయి

నమ్మడం లేదు..బీజేపీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. దమ్ముంటే ఎన్నికల్లో న్యాయంగా పోరాడాలని సవాల్ విసిరారు. బ్యాలెట్ లో పోటీ చేస్తే బీజేపీ గెలవలేదని వారికి తెలుసన్నారు. ఇటీవల జరిగిన బీహార్ ఎన్నికల్లో ఓడిపోయినందుకు బాధపడాల్సిన అవసరంలేదన్నారు. ఎందుకంటే బీజేపీ ఓట్ చోరీతో గెలిచిందన్న విషయం దేశమంతా తెలుసన్నారు.

ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని, ప్రధాని మోదీని, అమిత్ షాను నమ్మడం లేదన్నారు. అందుకే పార్లమెంటులో బీజేపీ ఆత్మవిశ్వాసం తగ్గిందన్నారు. పార్లమెంటును నడుపుతున్న తీరును ప్రియాంకగాంధీ తీవ్రంగా విమర్శించారు. ప్రజలను పీడిస్తున్న సమస్యలపై లేవనెత్తేందుకు ప్రభుత్వం భయపడుతోందన్నారు. బదులుగా వందేమాతరం పై చర్చకు పెట్టిందన్నారు.

SIR% ఎన్నికలపై

చర్చించాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పట్టుబట్టడంతో బీజేపీ వెనక్కి తగ్గిందన్నారు. ప్రజా సమస్యలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పేపర్ లీక్, వంటి పెద్ద సమస్యలపై చర్చించేందుకు బీజేపీ ప్రభుత్వానికి ధైర్యం లేదని ఆరోపించారు ప్రియాంక గాంధీ.

ఎన్నికల్లో అక్రమాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాడుతుందన్నారు ప్రియాంకగాంధీ. ఓట్ చోరీ, %ూ×=% అంశంపై కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని విస్తృతం చేస్తుందన్నారు. ఇది బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కీలక ముందడుగు అన్నారు ప్రియాంకగాంధీ.

# అక్కడ మోదీ వ్యతిరేక నినాదాలతో మాకు సంబంధం లేదు

- మొదటి పేజి తరువాయి

వ్యతిరేకంగా కొందరు కార్యకర్తలు అనుచిత నినాదాలు చేయడంతో రాజకీయ దుమారం రేగింది. అయితే, ఈ వివాదంతో తమకు ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది.ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వం కుమ్మక్కై ఎన్నికలను తారుమారు చేస్తున్నాయని ఆరోపిస్తూ ఆదివారం ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కొందరు కార్యకర్తలు "మోదీ తేరీ కబ్ర ఖుదేగీ, ఆజ్ నహీ తో కల్ ఖుదేగీ" (మోదీ నీ సమాధి తవ్వుతాం, ఈ రోజు కాకపోతే రేపు) అంటూ నినాదాలు చేశారు. దీంతో పాటు "ఓట్ల దొంగ.. గద్దె దిగు" అంటూ కూడా స్లోగన్స్ వినిపించాయి.ఈ నినాదాలు తీవ్ర చర్చనీయాంశం కావడంతో కాంగ్రెస్ పార్టీ స్పందించింది. కాంగ్రెస్ ఎంపీ తారిఖ్ అన్వర్ మాట్లాడుతూ.. "అవి పార్టీ అధికారిక నినాదాలు కావు. అవగాహన లేని కొందరు కార్యకర్తలు అలా చేసి ఉండొచ్చు. 'ఓట్ల దొంగ.. గద్దె దిగు' అన్నదే మా అసలు నినాదం," అని వివరించారు.

మరో సీనియర్ నేత నానా పటోలే మరో అడుగు ముందుకేసి, ఇది బీజేపీ కుట్ర అయి ఉండొచ్చని ఆరోపించారు. "ఇలాంటి నినాదాలు కాంగ్రెస్ పార్టీ నుంచి రావు. అసలు సమస్యను పక్కదారి పట్టించేందుకే బీజేపీ తమ వాళ్లను పంపి ఇలాంటి నినాదాలు చేయించి ఉండొచ్చు. 'ఓట్ల దొంగ.. గద్దె దిగు' అనే నినాదాన్ని రాహుల్ గాంధీ ఇచ్చారు. మిగతా వాటితో మాకు సంబంధం లేదు" అని ఆయన స్పష్టం చేశారు.

# రాజకీయాల్లో ప్రత్యక్ష పోటీకి ఆసక్తి లేదు

- మొదటి పేజి తరువాయి

గత ఎన్నికల్లో అనకాపల్లి లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయాలని భావించినా, పొత్తులో భాగంగా ఆ సీటు బీజేపీకి దక్కిన విషయం తెలిసిందే. శ్రీకాకుళంలో ఇప్పటికే కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న తరుణంలో, నాగబాబు పోటీ చేస్తారనే ప్రచారం కూటమిలో అనవసర ఇబ్బందులకు దారితీయవచ్చని భావించిన ఆయన, ముందుగానే తన వైఖరిని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ ప్రకటనతో ఉత్తరాంధ్రలో ఆయన పోటీపై వస్తున్న వదంతులకు తెరపడినట్లయింది.

### ఆస్ట్రేలియాలోని బాండీ బీచ్ లో కాల్పులు...

# 12 మంది మృతి

- మొదటి పేజి తరువాయి

వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారికి ప్రథమ చికిత్స అందించి, సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ఇది ఇంకా కొనసాగుతున్న ఘటన అని, సమీప ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని పోలీసులు సూచించారు.కాల్పుల శబ్దాలు, పోలీసు సైరన్లతో బాండీ బీచ్ ప్రాంతం దద్దరిల్లింది. ప్రాణభయంతో పర్యాటకులు, స్థానికులు పరుగులు తీస్తున్న దృశ్యాలతో కూడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. నల్ల దుస్తులు ధరించిన ఇద్దరు వ్యక్తులు బాండీ బీచ్‌లోని ఒక వంతెన వద్ద కాల్పులు జరిపినట్టు స్థానిక మీడియా కథనాలు పేర్కొన్నాయి.ఈ ఘటనపై ప్రధాని ఆంథోనీ అల్బనీస్ కార్యాలయం స్పందించింది. పరిస్థితిని సమీక్షిస్తున్నామని, ప్రజలు పోలీసుల సూచనలు పాటించాలని కోరింది. ప్రస్తుతం పోలీసులు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించారు. ఇద్దరు దుండగుల్లో ఒకరిని భద్రతా బలగాలు హతమార్చాయి.

### బాపట్ల జిల్లాలో క్రైమ్ సీన్... భార్యను చంపి

# బైక్ పై పీఎస్ కు తీసుకొచ్చాడు!

- మొదటి పేజి తరువాయి

అక్కడ ఇద్దరి మధ్య మళ్లీ వాగ్వాదం జరగడంతో, తీవ్ర ఆగ్రహానికి గురైన వెంకటేశ్వర్లు ఆమె గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం మహాలక్ష్మి మృతదేహాన్ని తన బైక్‌పైనే ఉంచి, సంతమాగులూరు పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి లొంగిపోయాడు.ఈ ఘటనతో షాక్‌కు గురైన పోలీసులు వెంటనే మృతదేహాన్ని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మహాలక్ష్మి అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం రొంపిచర్ల పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జగన్ పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తం

- మొదటి పేజి తరువాయి

సునీత తీవ్రంగా విమర్శించారు. ఆదివారం తన నియోజకవర్గంలో పర్యటించిన ఆమె, పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు.

పర్యటనలో భాగంగా కక్కలపల్లి గ్రామ చెరువుకు గ్రామస్తులతో కలిసి జలహారతి ఇచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మీడియాతో మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు పాలనలోనే రాష్ట్రంలోని మారుమూల గ్రామాలకు సైతం నీరు అందుతోందని అన్నారు. ఆయన కృషితోనే చెరువులు జలకళను సంతరించుకుంటున్నాయని, దీంతో రైతులు, గ్రామ ప్రజలు ఆనందంగా ఉన్నారని తెలిపారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం వెనుకబడిపోయిందని ఆరోపించారు. ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలో ప్రతి గ్రామం అభివృద్ధి పథంలో పయనిస్తోందని, ఆయన పాలనతోనే గ్రామాలు సస్యశ్యామలం అవుతున్నాయని పరిటాల సునీత పేర్కొన్నారు.

# ఏఐలో భారత్ హవా.. ప్రపంచంలో మూడో స్థానం

- మొదటి పేజి తరువాయి

యూనివర్సిటీ ఆదివారం విడుదల చేసిన 'గ్లోబల్ ఏఐ వైబ్రెన్సీ టూల్' ర్యాంకింగ్స్‌లో ఈ విషయం వెల్లడైంది. దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ రంగం, నైపుణ్యం కలిగిన మానవ వనరులే ఈ ఘనతకు కారణమని నివేదిక పేర్కొంది.ఈ జాబితాలో 78.6 స్కోర్‌తో అమెరికా అగ్రస్థానంలో ఉండగా, 36.95 స్కోర్‌తో చైనా రెండో స్థానంలో నిలిచింది. భారత్ 21.59 స్కోర్‌తో మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ క్రమంలో దక్షిణ కొరియా, యూకే, సింగపూర్, జపాన్, కెనడా, జర్మనీ, ఫ్రాన్స్ వంటి అనేక అభివృద్ధి చెందిన దేశాలను భారత్ అధిగమించడం విశేషం.పరిశోధన, అభివృద్ధి (%=డఐ%), టాలెంట్ లభ్యత, పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ విధానాలు వంటి అనేక కీలక అంశాలను విశ్లేషించి స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ ఈ ర్యాంకులను కేటాయించింది. ముఖ్యంగా 'టాలెంట్' విభాగంలో భారత్ ప్రపంచంలోని టాప్-3 దేశాల్లో ఒకటిగా నిలిచింది. దేశంలోని ఇంజనీర్లు, డెవలపర్‌ల భారీ సంఖ్య ఇందుకు దోహదపడింది.తక్కువ-మధ్య ఆదాయ దేశాల కేటగిరీలో ఈ జాబితాలో ఇంత ఉన్నత స్థానంలో నిలిచిన ఏకైక దేశం భారత్ కావడం గమనార్హం. ఏఐ రంగంలో భారత్‌లో పెరుగుతున్న పెట్టుబడులు, బలమైన స్టార్టప్ వ్యవస్థ, విస్తరిస్తున్న పరిశోధనలకు ఈ ర్యాంకింగ్ అద్దం పడుతోంది. అయితే, ఏఐ అభివృద్ధిలో దేశాల మధ్య అంతరం పెరిగితే ప్రపంచ అసమానతలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని నివేదిక హెచ్చరించింది.

# సందిపూడి కాలువ పూడికతీత ప్రారంభం.

**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 14:**మండలంలోని సందిపూడికి చెందిన చింతలూరు నీటి సంఘం డైరెక్టర్ పల్ల వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ఆ గ్రామ ఆయకట్టుకు చెందిన పంట కాలువ పూడికతీత పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆదేశాల మేరకు మండల పరిషత్ నిధులు లక్ష రూపాయలు మంజూరు చేయగా దానికి స్థానిక రైతులు విరాళాలు సేకరించి పంట కాలువ పూడికతీత పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ పూడికతీత ప్రోక్లైన్ వినియోగించి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన అన్నారు. ఈ కాలువ పూడిక తీత సుమారుగా మూడు రోజులు పాటు ఉండవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తోట వెంకటేశ్వర్లు, అడపా వీర్రాజు, దొడ్డ సత్తిపండు కూటమి నాయకులు రైతులు సంయుక్తంగా పర్యవేక్షిస్తున్నారు.



పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# సామాన్యులను వేధిస్తే సహించేది లేదు.



## అలాంటి వారికి అండగా నిలబడతాను.

**మండపేట.పెన్ పవర్.డిసెంబర్ 14 :**మండపేట అభివృద్ధి పై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ రాష్ట్ర సబ్ ఆర్డినేటర్ కమిటీ చైర్మెన్ ఎమ్మెల్సీ మండపేట నియోజకవర్గ వైసిపి ఇన్ ఛార్జ్ తోట త్రిమూర్తులు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కు సవాల్ విసిరారు.

మండపేట టీడీపీ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తీరుపై వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ, నియోజకవర్గ కో ఆర్డినేటర్ తోట త్రిమూర్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని మండపేట కౌన్సిల్, కపిలేశ్వరపురం మండల పరిషత్ పాలకవర్గం వ్యవహారాల్లో ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అవలంభించిన తీరు అప్రజాస్వామికన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ప్రభుత్వ రంగంలో ప్రారంభించిన వైద్య కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడాన్ని నిరసిస్తూ కోటి సంతకాలు సేకరణ ఉద్యమం మండపేట నియోజకవర్గంలో విజయవంతం కావడాన్ని ఎమ్మెల్యే వేగుళ్ళ జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల తర్వాత టీడీఎల్‌పీ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ వారిని చేర్చుకోనని, చేర్చుకోవాల్సి వస్తే వారు అనుభవిస్తున్న పదవులకు రాజీనామా చేసి రావాల్సి ఉంటుందని స్వయంగా చంద్రబాబు చెప్పారని ఎమ్మెల్సీ తోట గుర్తు చేశారు. చంద్రబాబు చెప్పిన నీతులు ఎమ్మెల్యే వేగుళ్ళ పాటిస్తున్నారా అని ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ గుర్తుపై గెలిచిన మండపేట మున్సిపల్ కౌన్సిలర్లు, కపిలేశ్వరపురం మండలంలోని ఎంపీటీసీ సభ్యులు వారి పదవులకు రాజీనామా చేసిన తర్వాతనే టీడీపీలోకి చేర్చుకున్నారా అన్నదానిపై ఎమ్మెల్యే వేగుళ్ళ స్పందించాలన్నారు.

ప్రజల్లో సేవ చేయాలన్న ఉద్దేశంతో స్థానిక ఎన్నికల్లో సామాన్యులు పోటీ చేసి ప్రజాప్రతినిధులవుతారని, వారిపై ఎమ్మెల్యే వేగుళ్ళ రాజకీయం చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఎమ్మెల్సీ తోట ఎద్దేవా చేశారు. అందుకు మండపేట పట్టణం, రూరల్, కపిలేశ్వరపురం, రాయవరం మండలాల్లోని వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులను వేధిస్తున్న తీరే నిదర్శనమన్నారు. దక్కిన అధికారాన్ని ప్రజాభ్యుదయం కోసం వినియోగించకుండా ప్రతిపక్ష పార్టీల వారిని అణచివేసేందుకు వినియోగిస్తానంటే చూస్తూ ఊరుకోనన్నారు. నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ సభ్యులకు, కౌన్సిలర్లకు డబ్బులు ఎర చూపించారని, డబ్బుకు లొంగని వారిని వారి ఆర్థిక పరిస్థితులను సాకుగా చేసుకుని వేధింపులకు దిగారన్నారు. అంగర 2 ఎంపీటీసీ ఇల్లును తొలగిస్తామన్నారన్నారు. జీవనాధారంగా ఉన్న రేషన్ షాపును రద్దు చేయిస్తామని కపిలేశ్వరపురం ఎంపీటీసీని బెదిరించారన్నారు. అవే చేసి ఉంటే బాధితులకు అండగా తాను స్వయంగా ప్రత్యక్షమవుతానని ఎమ్మెల్సీ తోట భరోసా ఇచ్చారు. ఎన్ని ఇబ్బందులకు గురి చేసినా కపిలేశ్వరపురం మండలంలో 12 మంది ఎంపీటీసీ సభ్యులు నిజాయతీగా నిలబడి ఎంపీపీని గెలుపించుకున్నారన్నారు.

2019 నుంచి 2014 మధ్య ఐదేళ్ళపాటు వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు అత్యధిక స్థానిక సంస్థల స్థానాల్లో వైఎస్సార్‌సీపీ గెలిచిందని, అయినా ఏనాడూ ప్రతిపక్ష ప్రజాప్రతినిధులను ప్రలోభాలకు గురి చేయడం, వేధించడం చేయలేదన్న విషయాన్ని ఎమ్మెల్యే వేగుళ్ళ గుర్తు చేసుకోవాలన్నారు.

ఎమ్మెల్సీ తోట వ్యవహార శైలి నచ్చక కపిలేశ్వరపురం మండలానికి చెందిన ఏడుగురు వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీలు ఆ మండలానికి చెందిన టీడీపీ నాయకుడు రెడ్డి ప్రసాద్ దగ్గరకు వెళ్ళి టీడీపీలో చేరుతామని చెప్పారని స్వయంగా ఎమ్మెల్యే వేగుళ్ళ చెప్పడం అవాస్తవమన్నారు. వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీలు రెడ్డి ప్రసాద్ దగ్గరకు వెళ్ళారా? రెడ్డి ప్రసాదే మరేదో పని ఉందంటూ ఎంపీటీసీలను తనదగ్గరకు పిలుపించుకున్నారా అన్నది అందరికీ తెలుసు అన్నారు. ఆ విషయాన్ని అవసరమైతే ఎంపీటీసీ సభ్యులే స్పష్టం చేస్తారన్నారు. ప్రజలతో తాను ఎలా మసలుకుంటానో, కష్టం వస్తే తాను ఎలా స్పందిస్తానో ప్రజలందరికీ తెలుసని ఎమ్మెల్సీ తోట అన్నారు.

ఎమ్మెల్యే వేగుళ్ళకు రాజకీయంగా ఏదైనా ద్వేషం ఉంటే తనపై చూపించుకోవాలని ఎమ్మెల్సీ తోట అన్నారు. సామాన్య ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలపై వేధింపులకు దిగవద్దని హితవు పలికారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే ప్రజలే సరైన సమయం తగిన బుద్ధి చెబుతారన్నారు.

ఏడుగురు ఎంపీటీసీల్లో తాతపూడి ఎంపీటీసీ వెంకటలక్ష్మికి రెండున్నర సంవత్సరాలు ఎంపీపీ పదవి ఇస్తామని చెప్పామని అంటూ వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీల వ్యవహారాలతో ఎమ్మెల్యే వేగుళ్ళకు ఏం సంబంధమని ఎమ్మెల్సీ తోట ప్రశ్నించారు. ఏ పదివి ఎవరికి ఇవ్వాలో ఎంపీటీసీ సభ్యులు చూసుకుంటారని, ఎదుటి పార్టీ వ్యవహారాల్లో కలుగు చేసుకోవడం అనైతికమన్నారు.

80 లక్షలు నిధులు కపిలేశ్వరపురం మండల పరిషత్‌లో సిద్ధంగా ఉండగా వాటి వినియోగానికి అడ్డుపడుతున్నది వేగుళ్ళ జోగేశ్వరరావు కాదా అని ఎమ్మెల్సీ తోట ప్రశ్నించారు. 19 గ్రామాలకు ప్రాధాన్యమిస్తూ ఖర్చు చేద్దామని ఎంపీటీసీలు చెబుతుండగా, 50 శాతం నిధులను తనకు కేటాయించాలని ఎమ్మెల్యే వేగుళ్ళ ఒత్తిడి చేయడం వాస్తవంకాదా అన్నారు. ఇలాంటి వైఖరితో అభివృద్ధిని అడ్డుకుంటున్న చరిత్ర ఎమ్మెల్యే వేగుళ్ళదన్నారు. నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ హయాంలో జరిగిన అభివృద్ధిపై చర్చించేందుకు తాను సిద్ధమన్నారు. కృష్ణార్జున చౌదరి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలో తాను చేసిన అభివృద్ధి కనిపించడంలేదా అని ప్రశ్నించారు. డంపింగ్ యార్డు సమస్య పరిష్కారం చేసి ఉండకపోతే పట్టణంలో పారిశుద్ధ్యం పరిస్థితిలు సమస్యగా ఉండేవన్నారు. మండపేట%-% ద్వారపూడి రహదారిని వైఎస్సార్‌సీపీ హయాంలో పూర్తి చేయగా ఆరహదారిలో కనీసం కల్వర్టులను కూడా పూర్తి చేయలేని స్థితిలో ఎమ్మెల్యే జోగేశ్వరరావు ఉన్నారన్నారు. గ్రామాల అభివృద్ధికి అధికారులు ద్వారా అడ్డుకుంటున్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఏ గ్రామంలో ఏఏ పనులను ఎమ్మెల్యే వేగుళ్ళ అడ్డుకుంటున్నారో వివరించగలనని, వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు తాను అలా అడ్డుకున్న పరిస్థితులను ఏమైనా చూపించగలరా అని ఎమ్మెల్యే వేగుళ్ళను ఎమ్మెల్సీ తోట ప్రశ్నించారు.

ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులను వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులను వేధించే ఆయుధంగా ఎమ్మెల్యే వేగుళ్ళ వాడుకుంటున్నరన్నది స్పష్టమన్నారు. అందుకు కపిలేశ్వరపురంలో జరుగుతున్న వ్యవహారాలే ఉదాహరణ అన్నారు. మండల పరిషత్‌కు చెందిన రూ.80 లక్షలు నిధులతో పంచాయతీల్లో అభివృద్ధి పనులకు తీర్మాణాలు చేసినప్పటికీ అధికారులు వర్క్ ఆర్డర్లు ఇవ్వకపోవడమూ, ఇంతకు ముందు చేసిన పనులకు బిల్లులు చేయకపోవడం వెనుక ఎమ్మెల్యే వేగుళ్ళ ఉన్నదన్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన కోటి సంతకాలు సేకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి వచ్చిన స్పందనను ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్సీ తోట అన్నారు. కోటి సంతకాలు ఇంటిలో కూర్చుని పెట్టేసారని, టీడీపీ నాయకులు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం అవాస్తవమన్నారు. సంతకం తెల్లకాగితాల్లో పెట్టించలేదని, ప్రత్యేకంగా రూపొందించిన ఫారంలో సంతకం చేసిన వారి పేరు, సెల్‌నంబర్ తదితర పూర్తి వివరాలున్నాయన్నారు. టీడీపీకి ఓటు వేసిన వారు సైతం సంతకాలు చేసిన విషయాన్ని టీడీపీ నేతలు గుర్తించాలన్నారు.

వైఎస్ జగన్ ప్రారంభించిన ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీ విధానం పేరుతో చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు అప్పగించిందని ఎమ్మెల్సీ తోట అన్నారు. పీపీపీ విధానం అనేది ఇప్పటికే ఇతర రాష్ట్రాల్లో విఫలమైందని, దాన్ని రద్దు చేసుకున్నారన్నారు. అలాంటి విధానాన్ని గొప్పదనీ, ప్రత్యేక కమిటీతో అధ్యయనం చేశామంటూ గొప్పలు చెప్పుకోవడం ఎమ్మెల్యే వేగుళ్ళకే దక్కిందన్నారు.

నాలుగు సార్లు ముఖ్యమంత్రి చేశానంటున్న చంద్రబాబు తన రాజకీయ చరిత్లో ఒక్క వైద్య కళాశాలను కూడా నెలకొల్పలేదన్న విషయాన్ని ఎమ్మెల్యే వేగుళ్ళ గుర్తించాలని ఎమ్మెల్సీ తోట అన్నారు. కోవిడ్ సమయంలో ప్రజలు పడ్డ ఇబ్బందులు నేపథ్యంలో 2022లో ప్రజారోగ్య రక్షణకై జిల్లాకో మెడికల్ కళాశాల చొప్పున రూ. 8,500 కోట్లు అంచనాతో ఏర్పాటు చేయాలని జగన్ నిర్ణయించారన్నారు. ఆ మేరకు విలువైన స్థలాలను, నిధులను సమకూర్చారన్నారు. వాటిలో ఏడు కళాశాలలు దాదాపు పూర్తి చేయడమూ జరిగిందన్నారు. మిగిలిన వ్యవహారాలను చంద్రబాబు ఎందుకు చేయలేరని ప్రశ్నించారు. విలువైన ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వాళ్ళ చేతుల్లో పెట్టడం వెనుక అధికారపార్టీ నేతల వ్యక్తిగత ఆర్థిక ప్రయోజనాలున్నాయని ప్రజలకు అర్థమైందన్నారు. దాన్ని కప్పి పుచ్చేందుకు పీపీపీ విధానంతో 1750 మెడికల్ సీట్లు విద్యార్థులకు వస్తాయని, అందులో ప్రభుత్వ కోటా ఉందని, ఆసుపత్రి మెడికల్ బిల్లులు ప్రభుత్వ పథకాలు ద్వారానే ఉంటాయనంటూ ప్రజలను ఎమ్మెల్యే వేగుళ్ళ పక్కదారి పట్టిస్తున్నారన్నారు. ప్రైవేటు వారి చేతుల్లో సంస్థ ఉన్నప్పుడు లాభమే పరమావధిగా ఉంటుందన్నది జగమెరుగని సత్యమన్న విషయాన్ని వేగుళ్ళ గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, పట్టణ వైసిపి కన్వీనర్ పిల్లి శ్రీనివాస్, నియోజకవర్గ వైసిపి ఆర్టీఐ అధ్యక్షులు మందపల్లి రవికుమార్, జిల్లా వైసిపి ప్రధాన కార్యదర్శి ఎర్రగుంట అయ్యప్ప, నియోజకవర్గం వైసీపీ ఐటీ వింగ్ కన్వీనర్ యరమాటి వెంకన్న బాబు, జిల్లా వైసిపి యువజన విభాగ కార్యదర్శి కొనాల బోస్,నాయకులు పిల్లా వీరబాబు, మీగడ శ్రీనివాస్, ఉండ్రాజవరపు అర్జున్, రామదాసు వీరబాబు పాల్గొన్నారు.

# దీపక్ నెక్సజెన్ సేవలు అభినందనీయం



**ఎమ్మెల్యే చింతమనేని**

**ఏలూరు డిసెంబర్ 12 పెన్ పవర్:** గ్రామాలలో మౌలిక వసతుల కల్పనలో సహకరిస్తున్న దీపక్ నెక్స్ జెన్ అధినేత సేవలు అభినందనీయమని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఏలూరు రూరల్ మండలం కోటీశ్వర దుర్గాపురం లో నెక్స్ జెన్ సహకారంతో రూ. 11 లక్షల వ్యయంతో నిర్మించిన వాటర్ ట్యాంకును ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి-4 స్ఫూర్తితో ఏలూరు రూరల్ మండలం కోటేశ్వర దుర్గాపురం గ్రామంలో నెక్స్ జెన్ పౌల్ట్రీ పౌల్ట్రీ ఫీడ్ పరిశ్రమ అధినేత అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం సహకారంతో కోటీశ్వర దుర్గాపురంలో గ్రామ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించే లక్ష్యంతో నిర్మించడం జరిగిందన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సమర్థవంతమైన ప్రభుత్వంతోపాటు, దాతల సహకారం అవసరమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ రోడ్ల ను అభివృద్ధి చేయడంతోపాటు గంటల వ్యవధిలో ధాన్యం బకాయిలు రైతులకు చెల్లిస్తూ అన్నదాత సుఖీభవ వంటి కార్యక్రమాల ద్వారా రైతులకు అండగా నిలుస్తుందన్నారు. అదేవిధంగా తల్లికి వందనం, స్త్రీ శక్తి వంటి సంక్షేమ పథకాల ద్వారా మహిళా లోకానికి భరోసానిస్తూ, యువతకు ఉపాధినిచ్చే జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు, పారిశ్రామిక అభివృద్ధికి సైతం కోటమి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే ప్రభాకర్ ను గ్రామ ప్రజలు స్వాగతించి పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా నెక్స్ట అధినేత వెంకట సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తన స్వగ్రామమైన గాలిపూడి గ్రామం తో పాటు ఏలూరు రూరల్ మండలంలోని గ్రామాల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనలో తమ సంస్థ తరుపున ముంజుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని కోటమి నాయకులతోపాటు, జాలిపూడి ఉపసర్పంచ్ దాసరి నరసింహారావు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# క్రీస్తు దీవెనలు అందరికీ ఉండాలి. ఎమ్మెల్యే వెంకట్రాజు

**గోపాలపురం/నల్లజర్ల, పెన్ పవర్, డిసెంబర్ 14.** స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. నియోజకవర్గంలోని నల్లజర్ల గ్రామ శివారులో జాతీయ రహదారి ప్రక్కన ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు నియోజకవర్గ నలుమూలల నుండి జనం తండోపతండాలుగా తరలివచ్చారు. మారుమూల గ్రామాల ప్రజల సైతం క్రిస్మస్ వేడుకలలో పాలు పంచుకునే విధంగా వాహన సదుపాయాన్ని కల్పించారు. స్థలం అంతా జనంతో క్రిక్కిరిసిపోయింది. పలువురు వాక్యోపదేశం చేసి ఏసుక్రీస్తు వారి యొక్క మహిమలను ప్రజలకు తెలియజేస్తూ కొనియాడారు. క్రైస్తవ గీతాలాపనలతో ప్రాంగణం దద్దరిల్లిపోయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యేసు క్రీస్తు పాపుల పాప పరిహారార్థమై మానవ రూపంలో భూమి పైకి వచ్చిన గొప్ప మహిమ గలవ్యక్తి అని కొనియాడారు. తల్లి మరియ ఏసుక్రీస్తు వారిని ఎంతో అద్భుతంగా పెంచారన్నారు. ఆయినాలోఎన్నో మంచి గుణాలు ఉన్నాయని ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తుని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. శాంత స్వభావం, క్షమించే గుణం, ఓర్పు, సహనం వంటి మంచి గుణాలను కలిగిన మహోన్నతమైన ఏసు సర్వత్ర పూజ్య నీయుడు అన్నారు. ఆయన దీవెనలు రాష్ట్రంలోని ప్రజానీకానికి, నియోజకవర్గంలోని ప్రజలకు పుష్కలంగా ఉండి అందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పలువురు దైవ సేవకులు, క్రైస్తవ సోదరులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# యువత స్వయం ఉపాధితో ఉన్నంతంగా ఎదగాలి.



**ప్రత్తిపాడు వైసిపి కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు.**

**కిర్లంపూడి, పెన్ పవర్ డిసెంబర్ 14:** యువత స్వయం ఉపాధితో ఉన్నతంగా ఎదగాలని ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ఆదివారం కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో రెడ్నం వేణుగోపాలకృష్ణ నూతనంగా ఏర్పాటు చేసిన హెూప్ ఐస్ క్రీమ్ పార్లర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు పెట్టిన వ్యాపారం విజయవంతం కావాలని, అభివృద్ధి చెందాలని , ఈ కొత్త ప్రయత్నంలో మీకు అదృష్టం, సంపద అనంతమైన అవకాశాలు లభించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు పెంటకోట నాగబాబు, కర్రి సూర్యకుమార్ తదితరులు ఉన్నారు.

# జగన్మోహిని కేశవ స్వామి నిత్య అన్నదానానికి విరాళం

**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 14:** ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో వేంచేసియున్న పురాతన శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం విశిష్ట చరిత్రతో ప్రసిద్ధి గాంచింది. ముందు పురుష రూపంలో, వెనుక స్త్రీ రూపంలో స్వామివారు భక్తులకు దర్శనమిస్తూ, స్వామివారి రెండు పాదాల మధ్య నుంచి నిత్యం గంగా ఉద్భవించడం ఈ ఆలయ ప్రత్యేకతగా భక్తులు విశ్వసిస్తారు. ఈ అరుదైన వైశిష్ట్యాల కారణంగా రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటుంటారు. ఆదివారం స్వామివారి దర్శనానికి వచ్చిన రాజమహేంద్రవరం చెందిన త్రిపురనేని రాజేష్ కుమార్ %–% స్రవంతి దంపతులు ర్యాలి జగన్మోహిని కేశవ స్వామి, గోపాల స్వామి వారిని దర్శించుకుని ఆలయంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి రూ. 10,116 విరాళంగా సమర్పించారు.
ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు దంపతులకు ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారి దత్తు శ్రీ స్వామివారి శేష వస్త్రంతో వారిని సత్కరించారు.




## ప్రశాంతి కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా. సువర్ణ రాజు



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 14.**
నియోజకవర్గంలోని దేవరపల్లి మండలం గౌరీపట్నం గ్రామ పరిధిలోని ప్రశాంతి కాలనీ వాసుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు అన్నారు. ఆదివారం ఆయన కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను సువర్ణరాజు దృష్టికి తీసుకువెళ్లారు. తాము నిర్మిల గిరి పాఠశాల వెనుక రహదారి ప్రక్కన పెద్ద రాళ్లు గుట్టలు, చెట్లు పొదలతో నిండి నిరూపయోగం ఉన్న ప్రదేశాన్ని శుభ్రం చేసుకుని 24 సంవత్సరాలుగా గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నామన్నారు. తమకు పట్టాలు ఇప్పించాలని కోరారు. ఈ సమస్య స్పందించిన సువర్ణ రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 30 ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అయితే ప్రభుత్వం నివాస స్థలాలకు సంబంధించి కొన్ని నిబంధనలు ఏర్పాటు చేసిందన్నారు. అయితే సమస్యను స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు, రెవెన్యూ అధికారులు, గ్రామ పెద్దలు దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆక్రమణల క్రమబద్ధీకరణకు గ్రామాల్లో గరిష్టంగా నెలకు పదివేల రూపాయల ఆదాయం పొందిన వారు మాత్రమే అర్హులన్నారు. అలాగే విద్యుత్ బిల్లు 300 యూనిట్లు పెంచకుండా ఉన్న చిన్న నిర్మాణాలను పరిగణలోనికి తీసుకుంటారు అన్నారు. నిబంధనలకు అనుగుణంగా 150 గజాల స్థలాలను ఉచితంగా క్రమబద్ధీకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు రామకృష్ణ, నాయకులు రమేష్, వసంత్ కాలనీ నాయకులు రమణమ్మ, రామారావు, లక్ష్మి కాలనీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ం

## అన్నయ్యపేటలో కాపు కళ్యాణమండపం ప్రారంభం

★ భోజనశాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తానని హామీ-మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం, పెన్,డిసెంబర్ 14:**
రామచంద్రపురం రూరల్ మండల పరిధిలోని అన్నయ్యపేట గ్రామంలో నిర్మించిన కాపు కళ్యాణ మండపాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ, కళ్యాణ మండపంలో భోజనశాల నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలకు ఈ కళ్యాణ మండపం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కళ్యాణ మండపం నిర్మాణానికి గతంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ తమ నిధుల నుంచి రూ. 30 లక్షలు, అప్పటి ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు రూ. 25 లక్షలు మంజూరు చేసినట్లు కాపు సంఘ నాయకులు తెలిపారు. భోజనశాల నిర్మాణానికి నిధులు కేటాయిస్తా మని హామీ ఇచ్చిన మంత్రి సుభాష్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందు దివంగత కాపు నాయకుడు వంగవీటి రంగ విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పిల్లి సూర్యప్రకాశ్, ఎంపీపీ అంబటి భవాని, గ్రామ సర్పంచ్ పెమ్మిరెడ్డి నాగేశ్వరరావు (దొరబాబు), సలాది శ్రీనివాసరావు, శేఖా బాబ్జితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో పక్షుల పరిశీలన, గుర్తింపుపై శిక్షణ కార్యక్రమం




ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అటవీశాఖ ఆధ్వర్యంలో అవగాహన

**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 14:** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో కాకినాడ అటవీశాఖ ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వాలంటీర్లకు పక్షుల పరిశీలన మరియు గుర్తింపుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు. కాకినాడ నుంచి కోనసీమ జిల్లా పరిధిలోని భైరవపాలెం వరకు విస్తరించి ఉన్న కోరంగి మడ అడవుల అభయారణ్యం అనేక పక్షిజాతులకు ఆవాస ప్రాంతమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రాంతంలో నివసించే పక్షుల పరిశీలన, గుర్తింపు అంశాలపై కళాశాలలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పక్షి సంరక్షణకారుడు కె. మృత్యుంజయ రావు మాట్లాడుతూ, మడ అడవులు వివిధ రకాల పక్షిజాతులు, ఉభయచరాలు, క్షీరజాతులకు సహజ ఆవాసాలని తెలిపారు. పక్షుల ఆహార అలవాట్లు, ఆవాసాలు, ప్రత్యుత్పత్తి, వలసలు, సంరక్షణ వంటి అంశాలను ఉదాహరణలతో వివరించారు. అటవీ శాఖ తరపున హాజరైన కోరంగి వన్యప్రాణుల జీవశాస్త్రవేత్త డి. మహేష్ బాబు మాట్లాడుతూ, కోరంగి మడ అడవులు మడజాతి మొక్కలతో దట్టమైన వృక్ష సంపద కలిగి ఉన్నాయని, ఇది అనేక అరుదైన పక్షి జాతులకు నిలయమని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు ఇటువంటి పర్యావరణ అంశాలపై అవగాహన పెంపొందించుకోవాలని, పక్షి సంరక్షణ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టి. తేజేశ్వరరావు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్ఎస్ఆర్ వరప్రసాద్కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సి. సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు టి. తేజేశ్వరరావు, డి. అశ్విని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవో గోపాలపురం యూనిట్ అధ్యక్షులుగా జోడాల



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 14.** గోపాలపురం యూనిట్ ఏపీ ఎన్జీవో అధ్యక్షునిగా స్థానిక తహసిల్దార్ కార్యాలయ ఏఎస్ఓ జోడాల వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపీ ఎన్జీవో సంఘ కార్యవర్గ ఎన్నిక గోపాలపురంలో ఎన్నికల అధికారి సేవా ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తూర్పుగోదావరి జిల్లా కమిటీ చైర్మన్ మీసాల మాధవరావు, కన్వీనర్ అనిల్ కుమార్, జిల్లా సభ్యులు వెంకటరమణ హాజరయ్యారు. అధ్యక్షులుగా వెంకటేశ్వరరావు కార్యదర్శిగా పాపారావు, సహాయ కార్యదర్శిగా డి మమ్మీ, ఉపాధ్యక్షులుగా వీర్రాజు, వెంకటేశ్వర బాబు, జే తిరుపతి రావు, సహాయ కార్యదర్శులుగా జి ఆశవల్లి, తారక రమేష్, శ్రీనివాస ప్రసాద్, కోశాధికారిగా నరసింహారాజు కార్యవర్గ సభ్యులుగా సురేఖ, సుజన ప్రియ, వెంకటేశ్వరరావు, ఎస్వీ సత్యనారాయణ, ప్రసన్న కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన అధ్యక్షులు జోడాల మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రతి నెల ఒకటే తేదీకి జీతాలు అందేలా ప్రభుత్వాన్ని కోరతామన్నారు. అలాగే డి ఏ లను విడుదల చేయడంతో పాటు కొత్త పిఆర్సి కమిషన్ త్వరితగతిని ఏర్పాటు చెయ్యాలని, ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని, పదవీ విరమణ చేసే ఉద్యోగులకు అదేరోజు అన్ని రకాల ప్రయోజనాలు చేకూర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం, తాళ్లపూడి, దేవరపల్లి మండలాలకు చెందిన ఉద్యోగులతో పాటు తూర్పుగోదావరి జిల్లా లో ఆయా శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సైతం హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన అధ్యక్షులు, సభ్యులను ఘనంగా సన్మానించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి 'మీ కోసం' కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 14:** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం డిసెంబర్ 15న యథావిధిగా నిర్వహించను న్నట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. ఈ కార్యక్రమంలో దాఖలైన అర్జీల పురోగతి, తమ ఫిర్యాదులకు సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు 'మీ కోసం' కాల్ సెంటర్ 1100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం డిసెంబర్ 15, సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కాకినాడ కలెక్టరేట్‌లోని వివేకానంద హాల్‌లోనిర్వహించబడుతుందన్నారు. పీజీఆర్ఎస్‌కు స్వయంగా హాజరుకాలేని అర్జీదారులు తమ ఫిర్యాదులను %వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ% వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరవ్వాలని ఆయన ఆదేశించారు. జిల్లా ప్రజలు పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మరోసారి కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి 'మీ కోసం' కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**కాకినాడ, పెన్ పవర్,డిసెంబర్ 14:** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం డిసెంబర్ 15న యథావిధిగా నిర్వహించను న్నట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. ఈ కార్యక్రమంలో దాఖలైన అర్జీల పురోగతి, తమ ఫిర్యాదులకు సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు 'మీ కోసం' కాల్ సెంటర్ 1100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం డిసెంబర్ 15, సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కాకినాడ కలెక్టరేట్‌లోని వివేకానంద హాల్‌లోనిర్వహించబడుతుందన్నారు. పీజీఆర్ఎస్‌కు స్వయంగా హాజరుకాలేని అర్జీదారులు తమ ఫిర్యాదులను %వీవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ% వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరవ్వాలని ఆయన ఆదేశించారు. జిల్లా ప్రజలు పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి మరోసారి కోరారు.



## మ్యాజిక్ ఫ్యామిలీ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 14:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో ప్రపంచ ప్రఖ్యాత ఇంద్రజాలికుడు, ప్రముఖ మనస్తత్వవేత్త శ్యామ్ జాదూగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. శ్యామ్ అడ్వాన్స్ ఫిజియోథెరపీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ సౌజన్యంతో, స్థానిక మాతృమూర్తి ఆలయం వద్ద పేదలకు పంపిణీ చేయుటకు ఈ క్యాలెండర్‌ను మడికి ఇంజనీరింగ్ అసిస్టెంట్ బల్ల శ్రీకాంత్ ఆవిష్కరించారు.
అనంతరం తొలి క్యాలెండర్‌ను శ్యామ్ తన మాతృమూర్తి విగ్రహం వద్ద ఉంచి తల్లికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుమారు 5 వేల క్యాలెండర్లను పేదలకు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు డాక్టర్ మోహిత్ సీత, సూర్యచంద్రరావు, శ్యామ్, అన్నపూర్ణ, శ్రీకాంత్, తేజశ్రీ, రిషిత్, జాన్విక తదితరులు పాల్గొన్నారు.

## థ్రెడ్ ఆర్ట్‌లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చిత్రపటం



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 14:** మండలం లో ఉచ్చిలి గ్రామానికి చెందిన పలువురు యువకులు 15 రోజుల పాటు శ్రమించి థ్రెడ్ ఆర్ట్‌లో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చిత్రపటాన్ని రూపొందించారు. ఈ ప్రత్యేక కళాఖండాన్ని వారు వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు బహూకరించారు. యూట్యూబ్ ద్వారా థ్రెడ్ ఆర్ట్ నేర్చుకుని ఈ చిత్రాన్ని రూపొందించినట్లు యువకులు తెలిపారు. కొత్తపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్న ఎమ్మెల్యేకు అభిమానంతో ఈ చిత్రాన్ని రూపొందించామని వారు చెప్పారు. ఈ థ్రెడ్ ఆర్ట్‌ను చూసి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఎంతో మెచ్చుకుని, యూట్యూబ్ ద్వారా నేర్చుకుని ఇంత అద్భుతంగా కళాఖండాన్ని రూపొందించిన యువకులను అభినందించారు. ఈ తరహా కళలకు మరింత ప్రోత్సాహం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా యువకులకు బహుమతులు అందజేశారు.

## గుబ్బల మంగమ్మ సేవలు జగదీశ్వరి దంపతులు



**గోపాలపురం/పోలవరం, పెన్ పవర్, డిసెంబర్ 14.** ఆంధ్ర, తెలంగాణ సరిహద్దుల్లో కొండ కోనల్లో వెలసిన శ్రీ గుబ్బల మంగమ్మ అమ్మవారిని రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ డైరెక్టర్ కొవ్వాసి జగదీశ్వరి, రాష్ట్ర గిరిజన సంక్షేమ సేవా సంఘం కార్యదర్శి విజయ్ నాయక్ దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా ప్రసిద్ధి చెందిన గుబ్బల మంగమ్మ అమ్మవారు బుట్టాయగూడెం మండల పరిధిలో ఉన్న అడవిలో కొలువై ఉన్నారు. గిరిజనుల చేత పూజలు అందుకుంటూ భక్తుల పాలిట కొంగు బంగారమై విరజిల్లుతున్న ఈ అమ్మవారిని దర్శించుకుంటే మేలు చేకూరుతుంది అనేది భక్తుల ప్రగాఢ నమ్మకం. ఆ నమ్మకంతో భక్తులు ప్రతి బుధ ఆదివారాలు అధిక సంఖ్యలో అమ్మవారి ఆలయానికి చేరుకొని అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు చెల్లించి నైవేద్యాలు సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరిస్తారు. ఇదే తరహాలో జగదీశ్వరి దంపతులు మొక్కుబడులు చెల్లించుకుని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రజానీకం సుభిక్షంగా ఉండాలని కూటమి పాలనలో రాష్ట్రం దినదిన అభివృద్ధి చెందాలని ప్రజలు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ మెమోరియల్ ఆధ్వర్యంలో మంగళవారం మెగా మెడికల్ క్యాంపు...

**అడ్డతీగల పెన్ పవర్, డిసెంబర్ 14 :** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అడ్డతీగల మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణంలో, ఎన్టీఆర్ ట్రస్ట్ మెమోరియల్ నేతృత్వంలో జిఎస్ఎల్ హాస్పటల్ రాజమండ్రి వారి సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా షుగర్, బిపి, కంటి సమస్య మరియు ఇతర సమస్యలు ఉన్నవారు ప్రతి ఒక్కరూ వచ్చి పరీక్షలు చేయించుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుజర్త. వెంకటరమణారెడ్డికూటమి నాయకుల కోరారు.

# కోరుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీట్ హోల్డర్లకు కౌన్సెలింగ్..

కోరుకొండ ఎస్ఐ శ్రీనివాస్..



**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 14:**కొరుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీట్ హెూల్డర్లకు ఆదివారం ఉదయం కొరుకొండ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించరు. ఈ కార్యక్రమం కొరుకొండ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ ఎస్. శ్రీనివాసు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్‌హెచ్ఓ మాట్లాడుతూ రౌడీ షీట్ హెూల్డర్లు తమ గత అలవాట్లను వీడి శాంతియుత జీవనం గడపాలని సూచించారు. చట్టాన్ని అతిక్రమించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే సమయంలో మంచి మార్గంలో నడుచుకుంటూ సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడపాలనుకునే వారికి పోలీస్ శాఖ పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రజల శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని గ్రామాల్లో మరియు పట్టణ పరిధిలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు రౌడీ షీట్ హెూల్డులు బాధ్యతగా ప్రవర్తించాలని సూచించారు. ఈ కౌన్సెలింగ్ కార్యక్రమంలో రౌడీ షీట్ హెూల్డర్లు పాల్గొని భవిష్యత్తులో చట్టబద్ధంగా జీవిస్తామని హామీ ఇచ్చారు.

# పేదల వైద్య ఖర్చులకు కంబాల 35 వేలు రూపాయలు ఆర్థిక సహాయం..

* యువకుడి మెరుగైన వైద్య ఖర్చులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటన..



**కోరుకొండ, పెన్ పవర్, డిశంబర్ 14:** కోరుకొండ మండలం నరస్సాపురం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. నర్సాపురం గ్రామానికి చెందిన పెద్దపాటి శివ లివర్ ప్రాబ్లంతో బాధపడుతున్నాడు. కంబాల శ్రీనివాసరావు గతంలో యువకుడి వైద్య ఖర్చులకు 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. ప్రస్తుతం యువకుడికి ఆరోగ్యం మరింత క్షీణించింది కుటుంబ సభ్యులు వైద్య సేవలకు ఆర్థికంగా పలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులు రాయపాటి సత్యనారాయణ, పోసిరామ్, యువత కంబాల శ్రీనివాసరావుకి తెలపగా స్పందించిన ఆయన యువకుడి ఇంటికి వెళ్లి అతనిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. తక్షణమే సహాయంగా పదివేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మెరుగైన వైద్య సేవలు కోసం లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. అలాగే గ్రామానికి చెందిన గుత్తుల దుర్గారావు షుగర్ ఎక్కువ అవ్వడంతో కాలు తీసేసారు. అతనిని కుటుంబ సభ్యులను పరామర్శించి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే చెప్పాడ శ్రీనివాసరావు అనే యువకుడికి బస్సు ప్రమాదంలో కాలు తీవ్రంగా దెబ్బతింది. నడవలేని స్థితిలో మంచానికే పరిమితం అయ్యాడు. అ యువకుడిని పరామర్శించి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా గుత్తుల పాపారావు అనే వ్యక్తి అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందాడు. వారి కుటుంబాన్ని కంబాల శ్రీనివాసరావు ఇంటికి వెళ్ళి పరామర్శించి, 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయపాటి సత్తిబాబు, అంచూరి రమణ, శివ, కడియాల వీరబాబు, నాగ రమేష్,రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు,యువత, గ్రామస్తులు, పాల్గొన్నారు.

# కిర్లంపూడిలో ఘనంగా పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం.



**కిర్లంపూడి, పెన్ పవర్,డిసెంబర్ 14:** కాకినాడ జిల్లా మండల కేంద్రమైన కిర్లంపూడి కొక్కొండ రామ శేషగిరిరావు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 1986- 87 సంవత్సరంలో పాఠశాలలో 10వ తరగతి చదువుకున్నారు. పదవ తరగతి చదువు అనంతరం ఉన్నత చదువుల కోసం విడిపోయి వివిధ రంగాల్లో స్థిరపడి,పెళ్లిళ్లు చేసుకుని పిల్లాపాపలతో కుటుంబ జీవితాన్ని హాయిగా గడుపుతున్నారు. పదవ తరగతి చదివి సుమారు 38 సంవత్సరాలు కావస్తుంది. తమ చిన్ననాటి స్నేహితులను కలుసుకోవాలని ఎవరికో వచ్చిన తలంపుతో కొందరు స్నేహితులు కలిసి ఆదివారం స్థానిక కొక్కొండ రామ శేషగిరిరావు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అపూర్వ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు కుటుంబ సమేతంగా హాజరై పాఠశాలలో చేసిన చిన్ననాటి చిలిపిశేష్టలను, తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు. చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన గురువులను గుర్తుంచుకొని పాఠశాలకు తీసుకువచ్చి ఘన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ చిన్ననాటి స్నేహితులను కలుసుకొని ఆనందంగా గడపడం చాలా సంతోషంగా ఉందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ఈ అపూర్వ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి వ్యయ ప్రయాసాలకు ఓర్చి సుదూర ప్రాంతాల నుండి కుటుంబ సమేతంగా తరలివచ్చిన పూర్వ విద్యార్థులు,చిన్ననాటి స్నేహితులకు పలువురు పూర్వ విద్యార్థులు పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, పెంటకోట సాయిబాబు,రెడ్నం రాజు, శరకణం రాజు, పొన్నాడ పవన్ కుమార్,దేవరకొండ శ్రీనివాసరావు,భజన శ్రీను, రెడ్నం చంద్రకళ,రేణుక, దువ్వూరి దుర్గాభవాని,రాపేటి సుబ్బలక్ష్మి,పద్మజ పలువురు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు

# భీమోలు పరిసర గ్రామలప్రజలు అప్రమత్తంగా ఉండాలి - రేంజర్ దావీదు రాజు




**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 14.**మండలంలోని భీమోలు గ్రామంలో పులి సంచరిస్తుదన్న సమాచారంతో ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని రాజమహేంద్రవరం అటవీ శాఖ రేంజ్ అధికారి ఎస్ దావీదు రాజు కోరారు. గ్రామ శివారులోని కొండపై పొలాల్లో పులి రెండు పిల్లలు సంచరిస్తున్నాయని గ్రామస్తులు విషయాన్ని తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. అటవీ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించగా కొన్ని పాదముద్రలు కనిపించాయి అన్నారు. స్థానికులు చెప్పిన సమాచారం మేరకు పరిసర పొలాల్లో కొన్ని నిఘా కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. పాదముద్రలు ఆధారంగా పలు ప్రదేశాలలో సుమారు ఆరు చోట్ల నిఘా కెమెరాలు ఏర్పాటు చేసి పులి యొక్క కదలికలను గుర్తించనున్నామన్నారు. అయితే చుట్టుపక్కల పొలాలకు వెళ్లే రైతులు కూలీలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఒక్కొక్కరు కాకుండా ముగ్గురు లేక నలుగురు కలిసి వెళ్లాలన్నారు. అలాగే చుట్టుపక్కల గ్రామాల ప్రజల సైతం రాత్రులు సమయాల్లో జాగ్రత్తగా ఉండడం శ్రేయస్కరం అన్నారు. రెండు మూడు రోజుల్లో పులికి సంబంధించిన పూర్తి సమాచారం తెలిసే అవకాశం ఉందని అప్పటివరకు ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. అయితే ఇప్పటికే ఆయా గ్రామాల్లో గ్రామాలలో టామ్ టామ్ ద్వారా ప్రజలకు సమాచారం చేరవేశామన్నారు. ఇదిలా ఉంటే పులికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని దావీదు రాజు అన్నారు.ఆయన వెంట సహాయ అటవీ శాఖ ఉప రేంజ్అధికారి జి వేణుగోపాల్, సిబ్బంది ఉన్నారు.

# హసన్‌బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు కుటుంబాన్ని పరామర్శించిన అక్కల రిశ్వంత్‌రాయ్



మాతృవియోగంపై సంతాపం వ్యక్తం చేసిన నాయకులు

**రామచంద్రపురం పెన్ పవర్, డిసెంబర్ 14:**రామచంద్రపురం మండలం హసన్‌బాద గ్రామ సర్పంచ్, బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి నాగిరెడ్డి సతీష్‌రావు ఇటీవల మాతృవియోగం పొందిన విషయం తెలుసుకున్న ద్రాక్షారామ మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ అక్కల రిశ్వంత్‌రాయ్ సర్పంచ్ స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సంతాపం తెలియజేస్తూ, మనోధైర్యం కలిగించే మాటలు చెప్పారు. ఈ పరామర్శ కార్యక్రమంలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు, రామచంద్రపురం వైస్ ఎం.పి.పి. శాఖా బాబి, ఓదూరు గ్రూప్ ఎండోమెంట్ ఈవో విత్తనాల శ్రీనివాస్, రామచంద్రపురం రూరల్ ఈనాడు విలేఖరి నరాల త్రిమూర్తులు, రామచంద్రపురం నియోజకవర్గ ప్రజాశక్తి విలేఖరి చొప్పెల్ల దేవానందం, ఆళ్ల సుబ్రహ్మణ్యం, మేడపాటి మురళీకృష్ణ, వార్డు సభ్యులు చోడిశెట్టి పాండురంగారావు, బొల్లం సత్తిరాజు, కాకిలేటి నాని, భలే బాబురావు, గ్రామస్థులు తదితరులు పాల్గొని నాగిరెడ్డి సతీష్‌రావు కుటుంబానికి తమ సానుభూతి తెలియజేశారు.

# భగవద్గీత శ్లోక పఠన పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఆషారుద్దీన్

* కోఆర్డినేటర్ కళ్యాణి ప్రసాద్



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 14.** గోపాలపురం లో జరిగిన భగవద్గీత శ్లోక పఠన పోటీల్లో కొయ్యలగూడెం వివిఎన్ పాఠశాలకు చెందిన విద్యార్థి ఆషారుద్దీన్ అత్యంత ప్రతిభ కనబరిచి బహుమతిని కైవసం చేసుకున్నారని భగవద్గీత పాఠశాల లెర్న్ గీత లివ్ గీత కోఆర్డినేటర్ వెలగా కళ్యాణి ప్రసాద్ అన్నారు. భగవద్గీతను విద్యార్థులకు పరిచయం చేయాలనే సదుద్దేశ్యంతో కొయ్యలగూడెం, గోపాలపురం, తాళ్లపూడి, దేవరపల్లి మండలాలకు చెందిన విద్యార్థులకు భగవద్గీత శ్లోక పఠన పోటీలు నిర్వహించామన్నారు. అయితే కొయ్యలగూడెం వివిఎన్ పాఠశాల లో ఏడవ తరగతి విద్యను అభ్యసిస్తున్న ఎస్కె ఆషారుద్దీన్ భగవద్గీత లోని కొన్ని శ్లోకాలను ఎంతో అనర్గళంగా చెప్పి సభికులను, చూపరులను ఆశ్చర్యానికి గురి చేశారన్నారు. తాను ముస్లిం మతానికి చెందిన వాడైనప్పటికీ భగవద్గీత శ్లోకాలు ఎంతో నేర్పుతో చెప్పి మతసామరస్యానికి ప్రతీక గా నిలిచాడు అని కొనియాడారు. ఈ సందర్భంగా ఆషారుద్దీన్ ని ఘనంగా సన్మానించినట్లు కళ్యాణి ప్రసాద్ లు తెలిపారు. భగవద్గీత ఆత్మవిజ్ఞాన శాస్త్రం అని తాము పూజ్య గురువులు డాక్టర్ శ్రీ లక్ష్మీధర్ బెహరా ఆదేశాల మేరకు గోపాలపురంలో ఈ కార్యక్రమాన్ని 2004 మంది విద్యార్థులతో ఏర్పాటు చేశామన్నారు. విజేతలకు బహుమతి 12,000 రూపాయలుతో పాటు 6000 రూపాయలు విలువచేసే శ్రీల ప్రభుపాదుల వారి ఆధ్యాత్మిక గ్రంథాలను ఇవ్వడం జరిగిందన్నారు. భగవద్గీత మానవ దైనందిక జీవితంలో ఒక భాగం అని ఆ అద్భుతమైన గ్రంథాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లడమే తమ ధ్యేయం అన్నారు.

# కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత.



* జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్.

కిర్లంపూడి, పెన్ పవర్,డిసెంబర్ 14:కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రహదారులకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. కిర్లంపూడి మండలం వీరవరం నుండి భూపాలపట్నం వరకు కోటి 80 లక్షల రూపాయలు ఎన్.ఆర్ ఈ.జి.ఎస్ నిధులతో నిర్మిస్తున్న బి టి రోడ్డు నిర్మాణం పనులను పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్ ఉమాశంకర్ తో కలిసి జ్యోతుల నవీన్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామీణ రహదారులకు అధిక ప్రాముఖ్యత ఇస్తూ గ్రామాల కనెక్టివిటీ రోడ్లన్నీ పూర్తి చేస్తున్నామన్నారు. ముఖ్యంగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని గ్రామీణ రోడ్లు, లింక్ రోడ్లు నిర్మాణ పనులు జరుగుతున్నాయని, అందులో భాగంగా కిర్లంపూడి మండలం వీరవరం గ్రామం నుండి భూపాలపట్నం గ్రామం వరకు కోటి 80 లక్షలతో నిర్మిస్తున్న రోడ్డు పనులు శరవేగంగా సాగుతున్నాయని, ఎక్కడ రాజీ లేకుండా, పూర్తి నాణ్యత ప్రమాణాలతో రోడ్డు నిర్మిస్తున్నామని తెలియజేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా ఈ రోడ్డు పనులు చేపట్టామని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నియోజవర్గానికి పంచాయతీరాజ్ నుండి 25 కోట్లు, ఆర్ అండ్ బి నుండి 27 కోట్లు నిధులు మంజూరు చేసి జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. తొందరలోనే రోడ్డు నిర్మాణం పూర్తిచేసి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలియజేసారు. ఆయన వెంట ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, ఎంపీపీ తోట రవి, ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు వీరంరెడ్డి కాశీ బాబు, వీరవరం, కిర్లంపూడి సొసైటీ చైర్మన్ లు తోట గాంధీ,కుర్ల చినబాబు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ సభ్యులు చదరం చంటిబాబు, తూము కుమార్, కాళ్ల వెంకటేష్, గొల్లపల్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కొరుకొండ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా ఎంపికైన పోలీస్ కానిస్టేబుల్‌కు సన్మానం..

* ఎస్ఐ ఎస్.శ్రీనివాస్..




**పెన్ పవర్, డిశంబర్ 14:** కొరుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నూతనంగా పోలీస్ కానిస్టేబుల్ (పి సి)గా ఎంపికైన అభ్యర్థులను ఆదివారం ఉదయం కొరుకొండ పోలీస్ స్టేషన్‌లో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కొరుకొండ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ ఎస్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్‌హెచ్ఓ మాట్లాడుతూ కఠినమైన పోటీ పరీక్షలను విజయవంతంగా అధిగమించి పోలీస్ శాఖలోకి అడుగుపెట్టిన నూతన కానిస్టేబుళ్లను అభినందించారు. పోలీస్ విధుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, ప్రజల పట్ల సేవాభావం అత్యంత ముఖ్యమని,విధి నిర్వహణలో నిబద్ధతతో పని చేసి శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. పోలీస్ శాఖలో సేవ చేయడం గౌరవంతో పాటు బాధ్యత కూడా అని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా విధులు నిర్వహించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన పోలీస్ కానిస్టేబుల్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కొరుకొండ పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏడువారాల వెంకటేశ్వర స్వామి నిత్య అన్నదానానికి లక్ష రూపాయల విరాళం



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 14:**ఏడువారాల వెంకన్నగా భక్తుల కోరిన కోరికలు తీర్చుతూ దినదినాభివృద్ధి చెందుతున్న కలియుగ వెంకటేశ్వర స్వామి సన్నిధానానికి తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ఏడు వారాల నోము నోసుకునే భక్తులు ఆలయ మాడవీధుల్లో ఏడు ప్రదక్షిణలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని దివ్య ఆశీస్సులు పొందుతున్నారు. అనంతరం ఆలయ సన్నిధిలో నిర్వహిస్తున్న అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా తణుకు పట్టణానికి చెందిన మోటపర్తి సూర్య వెంకట కృష్ణ శేషగిరిరావు –కాదంబరి సత్యవాణి దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి నిత్య అన్నదానానికి రూ. 1,00,116 విరాళంగా సమర్పించారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించగా, ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్యచక్రధర్రావు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించి సత్కరించారు.

# ఘనంగా కుడిపూడి సత్తిబాబు జన్మదిన వేడుకలు

వృద్ధులకు వికలాంగులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 14:**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శెట్టి బలిజ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. శెట్టి బలిజ సంఘం అధ్యక్షుడు పిల్లి శ్రీను టేకుమూడి గణేష్, ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. నామవరం వి.ఎస్ . మహాల్ వద్ద ఉన్న మానవీయ ఐక్య అసోసియేషన్ ఆశ్రమంలో మాసా ఫౌండేషన్ లో 50 మంది వృద్ధులకు, వికలాంగులకు అల్పాహారం, రగ్గులు, పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టేకుమూడి శ్రీ ను, శెట్టి బలిజ సంఘం అధ్యక్షుడు పిల్లి శ్రీను, గెద్దాడ వెంకట కృష్ణ, వడిశల నారాయణ రావు, గుత్తుల వెంకటేశ్వరరావు, వాసంశెట్టి శ్రీను, నోట్ల కుమార్, జిత్తుగ శ్రీను, పితాని మహాలక్ష్మి, పిల్లి భాస్కర రావు, సూరంపూడి శ్రీహరి రావు, కదలి శ్రీనివాస్, పంపన శివరామ్ తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ మిషన్ సేవలు అభినందనీయం

★ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ బొజ్జి రెడ్డి



**రంపచోడవరం/ గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 14:**ఏజెన్సీలో రామకృష్ణ మిషన్ గత నాలుగు దశాబ్దాలుగా అందిస్తున్న సేవలు అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి ప్రశంసించారు. ఆదివారం రంపచోడవరం గ్రామ శివారులో గల రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య శిబిరంలోని పలు విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్ మాట్లాడుతూ
ఈ వైద్య శిభిరం లో డాక్టర్ డాక్టర్ జి.వి.రామారావు , డాక్టర్ సుబ్రమణ్యం , డాక్టర్.వి.సుబ్బారావు ,డాక్టర్ పోతుల రామారావు , డాక్టర్ మణికంఠ, డాక్టర్ శ్రుతి వైద్య సేవలు అందించారు. రాజానగరం జి.యస్. ఎల్.జనరల్ ఆసుపత్రి నుండి ప్రత్యేక వైద్య నిపుణులు చెవి. ముక్కు గొంతు, చర్మ వ్యాధులు, ఎముకలు కీళ్ళు, స్త్రీల వ్యాధులు, జనరల్ వ్యాధులకు వైద్య సేవలు అందించారు. ఈ వైద్య శిభిరం లో పాల్గొన్న రోగులకు 89మందికి రక్తపరీక్షలు, 09మందికి థైరాయిడ్ పరీక్షలు , 12గురికి ఇ.సి.జి లు,14మందికి ఎక్స్ రే, లు , 07గురికి ఫిజియథెరపీ లు చేసినట్లు స్వామీజి తెలిపారు. వేమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి వారిచే కంటి వైద్య శిబిరం నిర్వహించి 97మందికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరము అయిన వారికి 16మందికి కళ్లజోళ్లు . 10మందిని కంటి ఆపరేషన్లు నిమిత్తం వెమగిరి పరమహంస యోగానంద కంటి ఆసుపత్రి కి తరలించారు. ఈ వైద్య శిభీరాన్ని రామక్రిష్ణ మిషన్ ధర్మ వైద్యశాల ఇంఛార్జి స్వామి లోకమయనంద మహారాజ్ పర్యవేక్షించారు. వైద్య శిబిరానికి హాజరైన రోగులకు సహాయకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో మాజీ జడ్పిటిసి యర్రా వెంకట రామ కృష్ణ , ఆడబాల బాపి రాజు, నందూరి రాంబాబు క్యాంప్ కో - ఆర్డినేటర్ కానుమోను శ్రీనివాస్, వాలంటీర్స్ ఎల్. జి.బి.భగిరథ రాజు. మంగిరెడ్డి, జీరాక్స్ రాము, చంద్రరావు,రాజా మల్లేష్, వై వి సత్యనారాయణ, రాఘవరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## కోటిలింగాల పేట దుర్గంధ సమస్యకు మోక్షం : ఎమ్మెల్యే వాసు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 14:**ఏళ్ల తరబడి సమస్యకు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత తాము శాశ్వత పరిష్కారం చూపించామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 41వ డివిజన్ కోటిలింగాల పేట పంప్ హౌస్ వద్ద చేపట్టిన గుర్రపు డెక్క తొలగింపు, డీ సిల్టేషన్ పనులను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్థానిక నాయకులు, నగర పాలక సంస్థ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోటిలింగాలపేట లో ఇబ్బందులు కలగ చేసిన దుర్గంధంతో ఈ ప్రాంతంలో పంప్ హౌస్ ను చెరువులో డీసిల్ట్ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. పేపరు మిల్లు సహకారంతో రూ. 25లక్షల సిఎస్సార్ నిధులతో డిసిల్టింగ్ పనులు చేపట్టామన్నారు. రూ. కోటి పాతిక లక్షలతో అదనంగా మరో పంప్ హౌస్ నిర్మించామన్నారు. రూ. 10 లక్షలు మున్సిపల్ కార్పొరేషన్ నిధులతో విద్యుత్ సరఫరా ఇప్పిస్తున్నట్లు తెలిపారు. ఒక కోటి 60లక్షల రూపాయలతో కోటిలింగాలపేటలో సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించామన్నారు. ఏనాటి నుంచో ఉన్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో కోటిలింగాల పేట వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. లూథర్ గిరిలో పెండింగ్ లో ఉన్న రోడ్ల పరిస్థితిని గమనించామని, పూర్తిచేయించనున్నట్లు హామీ ఇచ్చారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.

## జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అందిస్తున్న సేవలు ప్రశంసనీయం.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్14:** కాకినాడ జిల్లా విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం పేద విశ్వబ్రాహ్మణులకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పలువురు విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు జిల్లా కార్యవర్గాన్ని కొనియాడారు. కాకినాడ జిల్లా బ్రాహ్మణ సంఘం కార్యవర్గం కమిటీ అధ్యక్షులు అత్తిలి వీర బ్రహ్మం ఆదేశాల మేరకు ఆదివారం పెద్దాపురం వాస్తవ్యులు కొత్తలు గణేష్ కుమారుడు కొత్తల ప్రకాష్ రాజ్ పేద కుటుంబం కావడంతో బాబు చదువు కోసం కాకినాడ జిల్లా కమిటీని ఆశ్రయించారు, దీంతో కిర్లంపూడి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వం ట్రస్ట్ నుండి 25 వేల రూపాయలు, కిర్లంపూడి కొత్తల వీర ప్రసాద్ బ్రదర్స్ కామాక్షి జువెలరీ 5000 రూపాయలు, కాకినాడ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం 10000..రూపాయలు ఆర్థిక సహాయం మొత్తం కలిపి బాబు చదువు నిమిత్తం 40 వేల రూపాయలు చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అత్తిలి వీరబ్రహ్మం,ఉపాధ్యక్షులు ముదపాకరమణ, ప్రధాన కార్యదర్శి కొమ్మోజుసత్యనారాయణ, జాయింట్ సెక్రెటరీ కౌలూరి శ్రీనివాస్, కోశాధికారి వేముల అర్జున్ రావు, మహిళా ప్రధాన కార్యదర్శి గన్నవరపువిజయలక్ష్మి క్రమశిక్షణ కమిటీ కోచైర్మన్ ధరణాలకోట శీను,గౌర సలహాదారులు ఆవుపాటి తాతాచారి గౌరసలహాదారులు భోస్నాచారి,ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి గొట్టేటి దుర్గాప్రసాద్, జిల్లా కార్యదర్శి కిర్లంపూడి మండలం విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు గానుగుల శ్రీను, జిల్లా కార్యదర్శి వేముల మంగపతి, జిల్లా కార్యదర్శి నవర నాగభూషణం,అనుపోజు సుబ్రహ్మణ్యం,గౌరవ సలహాదారులు అల్లవరపునాగేంద్ర చారి,పలువురు విశ్వబ్రాహ్మణుల సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ల్లాలో నేటి నుంచి 21 వరకు గాంధీ శిల్ప్ బజార్ ప్రదర్శన



★ కార్పొరేషన్ వైస్ చైర్మన్ ఎమ్ డి. విశ్వం

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 14:**ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లా స్థాయిలో గాంధీ శిల్ప్ బజార్ ప్రదర్శన 15.12.2025 నుండి 21.12.2025 వరకు (ఏడు రోజులు) తూర్పు గోదావరి జిల్లా నగరంలోని ఉమా రామలింగేశ్వర కళ్యాణ మండపంలో నిర్వహించ నున్నట్లు ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం విశ్వం. ఆదివారం తెలిపారు.
నగరంలో ఏర్పాటు గాంధీ శిల్ప్ బజార్ ప్రదర్శన అమ్మకం లో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 40 మంది ప్రతిభావంతులైన హస్తకళాకారులు పాల్గొని, వివిధ రకాల చేతిపనులు మరియు చేతి నేయబడిన ఉత్పత్తులను ప్రదర్శించి విక్రయిస్తారని తెలిపారు. భారత ప్రభుత్వ టెక్స్టైల్స్ మంత్రిత్వశాఖ డెవలప్‌మెంట్ కమిషనర్ (హ్యాండీక్రాఫ్ట్స్) సహకారంతో జిల్లా స్థాయిలో ఈ ప్రదర్శన కమ్ అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.
ఈ ప్రదర్శనలో కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక బొమ్మలు, కలంకారి (బ్లాక్ , పెన్), వుడ్ కార్వింగ్స్, క్రోచెట్ లేస్, లెదర్ పప్పెట్స్, ఇమిటేషన్ ఆభరణాలు, డర్రీస్, కార్పెట్స్, టై అండ్ డై, డ్రై ఫ్లవర్స్, హ్యాండ్ ప్రింటెడ్ టెక్స్టైల్స్, మధురై సంగుడి, పిప్లి ఆప్లిక్ వర్క్ తదితర సంప్రదాయ హస్తకళా ఉత్పత్తులు ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ ప్రదర్శన లక్ష్యం హస్తకళాకారులను ప్రోత్సహించడం, వారి ఆదాయాన్ని పెంపొందించడం, భారతీయ హస్తకళల పరిరక్షణ కావడం విశేషమని పేర్కొన్నారు. ప్రదర్శన ప్రారంభం దీప ప్రజ్వలన కార్యక్రమం సోమవారం, 15 డిసెంబర్ 2025 ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమ, హ్యాండ్లూమ్స్ టెక్స్ టైల్స్ శాఖ మంత్రి శ్రీమతి ఎస్. సవిత ముఖ్య అతిథిగా హాజరవ్వ నున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్, ఆంధ్రప్రదేశ్ హ్యాండీక్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ - డాక్టర్ పసుపులేటి హరి ప్రసాద్ అధ్యక్షత వహిస్తారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి, పర్యాటక, సాంస్కృతిక ఽ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ , రాజమండ్రి ఎంపీ శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యేలు రాజమండ్రి (సిటీ) - ఆదిరెడ్డి శ్రీనివాస్
రూరల్ - గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, తూర్పు గోదావరి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్, డెవలప్‌మెంట్ కమిషనర్ ఆఫ్ హ్యాండీక్రాఫ్ట్స్ - శ్రీమతి అపర్ణ లక్ష్మి, విజయవాడ తో పాటు ఇతర జిల్లా స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ గాంధీ శిల్ప్ బజార్ ప్రదర్శన కం అమ్మకాలు డిసెంబర్ 15 నుంచి 21 వ తేదీ వరకు ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుండి రాత్రి 9.00 గంటల వరకు, ఆదివారాలు ప్రభుత్వ సెలవులు సహా ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ ప్రదర్శనను సందర్శించి, హస్తకళాకారులను ప్రోత్సహించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## అడ్డతీగల లో డిసెంబర్ 21 పల్స్ పోలియో కార్యక్రమం..

**అడ్డతీగల పెన్ పవర్, డిసెంబర్ 14 :** డిసెంబర్ 21న పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అడ్డతీగల ఎంపీడీవో కుమార్ తెలిపారు. రాష్ట్రంలో 'రెండు చుక్కలు - నిండు జీవితం' నినాదంతో డిసెంబర్ 21న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ డ్రైవ్లో భాగంగా 5 ఏళ్ల లోపు సుమారు 54 లక్షల మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యం. దీని కోసం రాష్ట్ర వ్యాప్తంగా 38,267 పోలియో బూత్లు ఏర్పాటు చేయనున్నారు. తొలిరోజు బూత్ల వద్ద, తర్వాత రెండు రోజులు ఇంటింటికీ తిరిగి టీకాలు వేసే కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీడీవో తెలిపారు.



## శ్రీ ప్రజ్ఞ విద్యాసంస్థల ట్రై ఇట్ పరీక్షకు విశేష స్పందన



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 14:** జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ విద్యాసంస్థలో ఆదివారం నిర్వహించిన ట్రై ఇట్ పరీక్షకు విశేష స్పందన లభించింది. సుమారు 1200 మందికి పైగా విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ ప్రజ్ఞ విద్యాసంస్థల చైర్మన్ బండారు నాగబాబు మీడియాతో మాట్లాడారు. గత రెండు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ ట్రైట్ పరీక్ష ఈ సంవత్సరం కూడా విజయవంతంగా నిర్వహించామన్నారు. విద్యార్థుల్లోని నైపుణ్యం వెలికి తీసేందుకు ఈ పరీక్ష దోహదం చేస్తుందన్నారు. ఈ పరీక్షకు హాజరైన విద్యార్థులు వారి తల్లిదండ్రులకు బస్సు సౌకర్యం కల్పించామన్నారు. పరీక్షలో విజేతలుగా నిలిచిన వారికి ఈనెల 21న మూడు కేటగిరీల్లో మొదటి బహుమతి రూ. 10వేలు, రెండవ బహుమతి రూ. 5వేలు, మూడో బహుమతి రూ. 3వేలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ తుమ్మల శ్వేత, ప్రిన్సిపాల్ అభి, ఇంచార్జ్ కొల్లా శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

## ఆంధ్ర నాట్యం పోటిల్లో ద్వితీయ స్థానాన్ని గెలుచుకున్న అభి, కిరణ్మయి లు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 14:**విజయవాడ స్వర నర్తన సంస్థ ఆధ్వర్యంలో ఏపి స్టేట్ క్రియేటివిటి అండ్ కల్చర్ కమిషన్ ఆంధ్ర నాట్య సంగమమ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి పోటిల్లో శ్రీ శివ సాయి కూచిపూడి కళా క్షేత్రం నిర్వకురాలు శ్రీమతి తణుకు సాయి మాదవి విద్యార్థులు అభి , కిరణ్మయి,తేజా, హాస్య, ఐశ్వర్యలు పాల్గొని ద్వితీయ స్థానాన్ని గెలుచుకున్నారు. ప్రసిద్ధ కూచిపూడి నృత్యకారిణిలు పాల్గొన్న ఈ పోటిల్లో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్న సాయి మాదవి విద్యార్థిణులు అభి, కీరణ్మయి, తేజ, హాస్య, ఐశ్వర్య లను పలువురు గురువులు అభినందించారు . కూచిపూడి పితామహులు చంద్రశేఖర్ మాష్టారు , పద్మ మోహన్ మేడమ్ అభి ని ప్రత్యేకంగా అభినందించి ఆశీర్వదించారు. శ్రీ శివ సాయి కూచిపూడి కళా క్షేత్రం విద్యార్థులకు మంచి భవిష్యత్ వుందని కితాబులిచ్చారు . ఈ పోటిల్లో ప్రతిభను చాటుకున్న అభి, కిరణ్మయి, తేజ , హాస్య, ఐశ్వర్య లను సాహితీ నగరం రాజమంద్రి కి ఎనలేని కీర్తిని దక్కించారని హిందూ ధర్మ రక్షణ సమితి నిర్వాహికులు ఆకుల మణికాంత్ కొనియాడారు .



## సగర సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన గుర్రం మహాలక్ష్మి



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 14:** సగర సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులుగా జగ్గంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన గుర్రం మహాలక్ష్మి ఎన్నికయ్యారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా 56 గ్రామాల నుండి సగర సంఘం గ్రామ పెద్దలు సమక్షంలో ఆదివారం గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో సగర సంఘం జిల్లా అధ్యక్ష ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అత్యధిక ఓట్లతో గుర్రం మహాలక్ష్మి (అబ్బు) విజయం సాధించారు. రాష్ట్ర సగర సంఘం మాజీ అధ్యక్షులు ములికే సత్యనారాయణ, సగర సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు నక్క కిషోర్, జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పొట్టు బాలనాగు, మన్యంవారిపాలెం మాజీ సర్పంచ్ పోటు కృష్ణ తదితరులు నూతన అధ్యక్షుడు మహాలక్ష్మికి పూలమాలలు వేసి సాలువాల తో సత్కరించారు. వైసిపి జగ్గంపేట మండల అధ్యక్షుడు రావుల గణేష్ రాజా తదితరులు గుర్రం మహాలక్ష్మిని సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు.

## జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అందిస్తున్న సేవలు ప్రశంసనీయం.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్14:** కాకినాడ జిల్లా విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం పేద విశ్వబ్రాహ్మణులకు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని పలువురు విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు జిల్లా కార్యవర్గాన్ని కొనియాడారు. కాకినాడ జిల్లా బ్రాహ్మణ సంఘం కార్యవర్గం కమిటీ అధ్యక్షులు అత్తిలి వీర బ్రహ్మం ఆదేశాల మేరకు ఆదివారం పెద్దాపురం వాస్తవ్యులు కొత్తలు గణేష్ కుమారుడు కొత్తల ప్రకాష్ రాజ్ పేద కుటుంబం కావడంతో బాబు చదువు కోసం కాకినాడ జిల్లా కమిటీని ఆశ్రయించారు, దీంతో కిర్లంపూడి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వం ట్రస్ట్ నుండి 25 వేల రూపాయలు, కిర్లంపూడి కొత్తల వీర ప్రసాద్ బ్రదర్స్ కామాక్షి జువెలరీ 5000 రూపాయలు, కాకినాడ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం 10000..రూపాయలు ఆర్థిక సహాయం మొత్తం కలిపి బాబు చదువు నిమిత్తం 40 వేల రూపాయలు చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అత్తిలి వీరబ్రహ్మం,ఉపాధ్యక్షులు ముదపాకరమణ, ప్రధాన కార్యదర్శి కొమ్మోజుసత్యనారాయణ, జాయింట్ సెక్రెటరీ కౌలూరి శ్రీనివాస్, కోశాధికారి వేముల అర్జున్ రావు, మహిళా ప్రధాన కార్యదర్శి గన్నవరపువిజయలక్ష్మి క్రమశిక్షణ కమిటీ కోచైర్మన్ ధరణాలకోట శీను,గౌర సలహాదారులు ఆవుపాటి తాతాచారి గౌరసలహాదారులు భోస్నాచారి,ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి గొట్టేటి దుర్గాప్రసాద్, జిల్లా కార్యదర్శి కిర్లంపూడి మండలం విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు గానుగుల శ్రీను, జిల్లా కార్యదర్శి వేముల మంగపతి, జిల్లా కార్యదర్శి నవర నాగభూషణం,అనుపోజు సుబ్రహ్మణ్యం,గౌరవ సలహాదారులు అల్లవరపునాగేంద్ర చారి,పలువురు విశ్వబ్రాహ్మణుల సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ భవనం లో పీఎంపీలకు ప్రధమ చికిత్స శిక్షణ

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 14:**పల్లెల్లో ప్రాధమికంగా వైద్య సేవలందించే పీఎంపీలకు ప్రధమచికిత్స శిక్షణ ఎంతో అవసరమని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ డాక్టర్ కామిరెడ్డి వెంకట రమణ అన్నారు.ఆదివారం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రధమ చికిత్స శిక్షణ కార్యక్రమం స్థానిక రెడ్ క్రాస్ భవనం నందు జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైస్ చైర్మన్ డాక్టర్ కేవీ రమణ పాల్గొని మాట్లాడుతూ ఎవరికైనా ఏదైనా అపాయం జరిగినప్పుడు నిపుణుల వైద్యం అందేవరకూ తాత్కాలికంగా చేయు ఉపయుక్తకరమైన వైద్య విధానమే ప్రధమ చికిత్స అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ శిక్షణ పొంది చిన్న చిన్న గాయాలకు, సాధారణ శరీర రుగ్మతలకు,రోడ్డు ప్రమాదంలో గాయపడిన , వ్యక్తి మంటల్లో చిక్కుకున్న , పాము కాటుకు గురియైన , ఎవరైన అపస్మారక స్థితి లో ఉన్నపుడు ఫస్ట్ ఎయిడ్ అందించి రోగి ప్రాణాలు కాపాడవచ్చునన్నారు.ఈ
శిబిరంలో ప్రధమ చికిత్స లో పలు అంశాలపై శిక్షణ అందించారు. రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు చిత్ర పటానికి రెడ్ క్రాస్ జిల్లా మేనేజింగ్ కమిటీ వైస్ చైర్మన్ రమణ,జిల్లా కోశాధికారి డాక్టర్ జి మహాలక్ష్మి,రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు, ఎమ్ పద్మావతి, డాక్టర్ జెల్లా సురేష్,బోను రామకృష్ణ, మేనేజింగ్ కమిటీ సభ్యులు, పీఎంపీ జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాస్ పూలమాలలు వేసి కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కో ఆర్డినేటర్ రాంబాబు,ఫస్ట్ ఎయిడ్ ట్రైనర్ వియ్యపు గోపాలకృష్ణ ,పీఎంపీ జిల్లా కార్యదర్శి పీ దేవానందం,పీఎంపీ రాష్ట్ర నాయకులు కోన సత్యనారాయణ,ఆలమూరు మండల అధ్యక్షులు ఏడిద లక్ష్మణాచార్యులు లతో పాటు సభ్యులు పాల్గొన్నారు. శిక్షణ అనంతరం పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్స్ అందజేశారు.

## శ్రీరంగపట్నం గ్రామంలో హిందూ సమ్మేళనం..

★ గ్రామ హిందూ సమ్మేళన ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో..



కోరుకొండ శ్రీరంగపట్నం గ్రామంలో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆదివారం సాయంత్రం శ్రీరంగపట్నం గౌరీ సెంటర్ వద్ద ఆర్ఎస్ఎస్ శతజయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు ఏపీఆర్ చౌదరి, అడపా సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రాంతం మందిర అర్చక పురోహిత ప్రముఖ విశ్వహిందూ పరిషత్ శివశంకర్ మాట్లాడుతూ హిందువులందరూ కులాలకు అతీతంగా ఐక్యమత్యంతో ఉండాలని గోవులను రక్షించాలని శ్రీ పురుషులు 20 - 22 సంవత్సరాలలో వివాహం చేసుకోవాలని తోటి హిందువులతో కలిసి ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీశెట్టి గన్ని రాజు, రాపేటీ సూర్య చందర్రావు, తనకాల శ్రీనివాస్ నాయుడు, ఆడారి వెంకటేశ్వరరావు, తనకాల ప్రసాద్, నేలపాల వెంకన్న, వెనకాటిరత్నం, సూరిశెట్టి సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

## కేశవరం లో ఉచిత కంటి వైద్య శిబిరం..

- 262 మందికి ఉచిత కంటి పరీక్షలు.
- ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ (ఎల్వీపిఈఐ) ఆధ్వర్యంలో..



**మండపేట. పెన్ పవర్, డిసెంబర్ 14:**'పీ4' కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కేశవరం గ్రామంలో ఆదివారం ఎల్.వి.ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ (ఎల్వీపిఈఐ) ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన ఆవశ్యకతను తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో గ్రామానికి చెందిన సుమారు 262 మంది ప్రజలు వినియోగించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు కర్రి తాతారావు, ఎంపీపీ ఉండమట్ల శ్రీనివాస్, కంటిపూడి శ్రీనివాస్, మండల తెలుగు యువత నాయకులు ఉండమట్ల సురేష్, ఉండమట్ల శ్రీనివాసు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## జనార్ధనస్వామి ఆలయంలో బారసాల కార్యక్రమం

చిన్నారిని ఆశీర్వదించిన యువనాయకులు బండారు సందీప్



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 14:**నవ జనార్ధన క్షేత్రాలలో ప్రముఖమైన ఆలమూరు శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన స్వామి వారి ఆలయంలో పెనికేరు వాస్తవ్యులు కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి అర్చక స్వామి శ్రీమాన్ ఖండవిల్లి వెంకట రాంబాబు, తిరుమల వెంకటేశ్వర స్వామి అర్చకులు అయిన అర్చకం రామాచార్యులు ,రమాదేవి దంపతుల కుమారుడు నవీన్, లక్ష్మీస్వాతి దంపతుల కుమార్తె బారసాల, నామకరణ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారికి అనంతమ్మ లక్ష్మీ సహస్ర గా నామకరణం చేశారు. ఈ కార్యక్రమానికి యువ నాయకులు బండారు సందీప్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, సభ్యులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం అర్చకులు బండారు సందీప్ కు వేదాశీర్వచనం,తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## సత్తిబాబు గౌడ్ ని సత్కరించిన కూటమి నేతలు



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 14:**మండలంలోని జొన్నాడకు చెందిన అయినవిల్లి సత్తిబాబు గౌడ్ ను ఆ గ్రామ కూటమి నేతల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విశేష సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న నేపథ్యంలో సత్తిబాబుకు బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా అధిష్టానం నియమించిందన్నారు. అలాగే సత్తిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో తాడి శ్రీనివాస్ రెడ్డి (బట్టి శ్రీను), గొడవర్తి దుర్గాప్రసాద్ (బాబి), నామాల సూరిబాబు, వీరి గోపి, గుత్తుల నాగేశ్వరరావు (పవన్ జి), మల్లిడి సూర్యనారాయణ రెడ్డి, భావన శ్రీనివాస్, వీరి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల జిల్లా కార్యాలయం ప్రారంభం

- ప్రభుత్వం ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి
- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కే.ఆర్ సూర్యనారాయణ




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 14**
రాష్ట్రంలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించాలని
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కే.ఆర్ సూర్యనారాయణ విజ్ఞప్తి చేశారు. స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ నూతన జిల్లా కార్యాలయాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన, మీడియాలోనూ, రాష్ట్ర కార్యవర్గ ఉద్యోగుల సమావేశంలోనూ గత ప్రభుత్వ హాయం లోను, ప్రస్తుత ప్రభుత్వ హాయం లోను ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వం వచ్చినా ప్రభుత్వ ఉద్యోగులపై లెక్కకి మించి వృత్తిపరమైన కొత్త కొత్త విధానాలు అమలు చేయడం వల్ల ఉద్యోగులపై తీవ్ర ఒత్తిళ్లు ఎదురవు తున్నాయని అన్నారు. ప్రభుత్వం పే రివిజన్ కమిషన్ ఏర్పాటు చేయాలని, ఐ యార్ పెంచాలని, బదిలీల్లో పారదర్శకత పాటించాలని, ఉద్యోగులపై అనవసరమైన సమీక్ష సమావేశాలను హేతుబద్ధీకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా అసోసియేషన్ నాయకులు రామ్మోహన్, దివ్య మాధురి, నాగ సత్య వేణి, లక్ష్మి ,శైలజ, మధులత, గంగాభవాని, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

# నల్లరాయిక్వారీలతో ఇబ్బందులు పడుతున్నాం



- ఓజు బంధ గ్రామస్తులు ఆవేదన
- ప్రజలకు హాని చేసే నల్ల రాయిక్వారీలను తక్షణమే మూసివేయాలి
- ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను

**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 14:**
ఏజెన్సీలో అక్రమంగా నిర్వహిస్తున్న నల్ల రాయి క్వారీ లను తక్షణమే మూసివేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను డిమాండ్ చేశారు.
ఆదివారం ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో గంగవరం మండలం ఒజుబంధ గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు ఆదివాసి లతో ఉప సర్పంచ్ కుంజం లక్ష్మణరావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హాజరైన గ్రామ ప్రజలు ఓజుబంధ గ్రామ ప్రాంతంలో ఉన్నటువంటి నల్ల రాయి క్వారీ వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విచ్చలవిడిగా బాంబ్ బ్లాస్టింగ్ చేయడం వల్ల నివాస గృహాలు, టీవీ లు పగిలిపోతున్నాయని, బ్లాస్టింగ్ జరిగినప్పుడు క్రషర్ స్టోన్ మిల్లు వల్ల వచ్చే దుమ్ము దూళి వలన అనారోగ్యం సమస్యలు వస్తున్నాయని ఇప్పటికే మూడు క్వారీలు నిర్వహణలో ఉండగా మరొక కొత్త క్వారీ మొదలు పెడుతున్నారని దీనిపై గ్రామసభల లో అందరం వ్యతిరేకించినప్పటికీ మొండిగా మైనింగ్ దారులు ముందుకు వెళు_న్నారని కావున దీనిపై సంఘం తరఫున న్యాయం చేయాలని, నిర్వహణలో ఉన్న మూడు క్వారీలను మూసి వేయించాలని అదేవిధంగా కొత్త క్వారీ కూడా మాకొద్దంటూ ప్రజలు కోరడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ ఆదివాసి సంక్షేమ పరిషత్ మైనింగ్ నిర్వహణ కు వ్యతిరేకం కాదని అయితే ప్రజలకు హాని కలిగించే విధంగా, ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా నడుస్తున్నటువంటి క్వారీలు ఎవరి ప్రయోజనాల కోసం అని ఆయన ప్రభుత్వాన్ని అధికారులను ప్రశ్నించారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నప్పుడు మైనింగ్లకు లీజులు ఎలా ఇస్తారని ఆయన మైన్స్ అండ్ జియాజి డిపార్ట్మెంట్ అధికారులను ప్రశ్నించారు. తప్పుడు మార్గంలో లీజులు పొంది ప్రజా ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా క్వారీలు నిర్వహిస్తా ఉంటే అటువంటి వారికి మైనింగ్ డిపార్ట్మెంట్ అండగా నిలుస్తుందని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. రంపచోడవరం డివిజన్లో ప్రజలకు, పర్యావరణానికి హాని కలిగించే ఇటువంటి క్వారీలు చాలా ఉన్నాయని. అయితే స్థానిక అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ క్వారీలు నిర్వహించబడుతున్నాయని చాలా చోట్ల ప్రజలు వ్యతిరేకిస్తున్నప్పటికీ కొంతమంది ప్రజలను మైనింగ్ మాఫియా అధికారులు ప్రజలను మభ్యపెట్టి, మోసం చేసి తమ వైపు లాక్కొని అక్రమ మైనింగ్ నిర్వహిస్తున్నారని ఇకనుంచి ఆదివాసి సంక్షేమ పరిషత్ ఏజెన్సీలో నిర్వహిస్తున్న మైనింగ్లపై తీవ్రస్థాయిలో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తుందని ఆయన హెచ్చరించారు. ప్రజలకు పర్యావరణానికి అడవికి, జీవజాతులకు ముఖ్యంగా ఏజెన్సీ చట్టాలను తూట్లు పొడుస్తున్న మైనింగ్ మాఫియాలు ఏజెన్సీ నుంచి తరమి కొట్టాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలకు హాని చేసే అక్రమ మైనింగ్ లపై ప్రజలంతా ఐక్యంగా కలిసి పోరాటం చేయాలని మైనింగ్ మాఫియా తో చేతులు కలిపి ఐక్యంగా కలిసి ఉండే ఆదివాసి ప్రజలు విడిపోవద్దని ఆదివాసులందరూ ఐక్యంగా కలిసి ఉంటేనే బలంగా పోరాటం చేయగలమని ఈ సందర్భంగా ఆయన ఆదివాసులను కోరారు. మైనింగ్ నిర్వహణదారులు సమస్యపై దరఖాస్తులు చేస్తుంటే భయభ్రాంతులకు గురి చేస్తున్నారని. ఇటువంటి తాటాకు చప్పుళ్ళకు ఆదివాసి సంక్షేమ పరిషత్ భయపడేది లేదని ప్రజలు కూడా తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాటం చేయాలని ధైర్యంగా ముందుకు కొనసాగాలని ఆయన అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని మైనింగ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ పై చర్యలు తీసుకోవాలని, ఏజెన్సీలో విచ్చలవిడిగా అక్రమ క్వారీ లు నిర్వహణలో ఉండటానికి మైనింగ్ డిపార్ట్మెంట్ కారణమని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వాలు దీనిపై స్పందించి ప్రజలకు హాని చేసేటటువంటి ఓజుబంధ నల్ల రాయి క్వారీలపై ఉక్కు పాదం మోపకపోతే ప్రజా ఉద్యమం తీవ్రతరం అవుతుందని ఆయన హెచ్చరించారు. క్వారీలను తక్షణమే మూసివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు చోడి ప్రదీప్ కుమార్ దొర, పీతా ప్రసాద్, చోడి ఏడుకొండలరావు, కంగాల అబ్బాయి దొర, గ్రామ పెద్దలు చేదం పోతురాజు, రాధాకృష్ణ దొర, సంకూరు దొర, దొరబాబు దొర, బాపనమ్మ, కాంతమ్మ, పార్వతి, ఉదయ్ కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉనికిని కాపాడుకునేందు కే వైఎస్సార్ నేతల అసత్యప్రచారం..

పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంపై వక్ర భాష్యం.
బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగి రెడ్డి ఆదిలక్ష్మి ధ్వజం.




**తాడేపల్లిగూడెం,పెన్ పవర్, డిసెంబర్ 14,** తమ ఉనికిని కాపాడుకునేందుకే వైయస్సార్ కాంగ్రెస్ నేతలు రాష్ట్రంలోని కూటమి సర్కార్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి భోగిరెడ్డి ఆదిలక్ష్మి ధ్వజమెత్తారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం బిజెపి కార్యాలయంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. భారతదేశాన్ని విశ్వ గురు స్థానంలో నిలవాలని కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారన్నారు. ఇందుకు గాను రాష్ట్రంలో వైద్య విద్యా కళాశాలలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక సహకారాన్ని కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని గుర్తు చేశారు. రాష్ట్రానికి కేంద్రం 17 వైద్య కళాశాలలో మంజూరు చేసినప్పటికీ నాటి వై ఎస్ జగన్ నాయకత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వాటి నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోయింది అన్నారు. జగన్ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి కోరవడిందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఈ కళాశాల నిర్మాణం సత్వరం పూర్తి చేసి సమర్థవంతంగా నాణ్యమైన విద్యను అందించేందుకుగాను చర్యలు చేపట్టిందన్నారు. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం విధానంలో అమలాపురం, మార్కాపురం, మదనపల్లి, ఆదోని, బాపట్ల, పెనుకొండ, పాలకొల్లు, నర్సీపట్నం, పార్వతీపురం వైద్య కళాశాల నిర్మాణం పూర్తి చేసి సత్వరం ప్రారంభించి నాణ్యమైన విద్యను అందించి విద్యార్థులకు న్యాయం చేసేందుకు గాను ప్రైవేట్ పబ్లిక్ భాగస్వామ్య విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. దేశంలో చతిస్ ఘడ్, మహారాష్ట్ర, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో పి పిపి విధానం అమల్లో ఉందని వైయస్సార్ కాంగ్రెస్ నేతలు తెలుసుకోవాలని ఆమె హితో పలికారు. ఢిల్లీ మెట్రో రైలు ప్రాజెక్టు, ఐఐఎం వంటి సంస్థలను పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో నిర్వహించిన సంగతి గుర్తుంచుకోవాలన్నారు. దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యం అంటే ఆయా కళాశాలలో ఆస్తులను ప్రైవేటుపరం చేయడం కాదని స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ విధానం వివిధ రాష్ట్రాల్లో అమల్లో ఉందని ఇవి సమర్థవంతంగా ఈ సంస్థలు పనిచేస్తున్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో ఆరోగ్య శ్రీ వంటి పథకాలు కూడా ఈ విధానంలో నిర్వహించిన సంగతిని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ప్రైవేట్ ప్రజా బాగస్వామ్యంతో ఈ కళాశాలలు నడుస్తాయన్నారు. ఈ విధానంలో విద్యార్థులకు అన్యాయం జరుగుతుందంటూ వైయస్సార్ కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఆరోపణలను ఆదిలక్ష్మి ఖండించారు. ఇప్పటికే ఆయా వైద్యుడు కళాశాలలో కేంద్ర ప్రభుత్వం సీట్లను చేయడం జరిగిందని, సామాన్య పేద విద్యార్థులకు న్యాయం జరుగుతుందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం తన వంతు ఆర్థిక సహాయాన్ని సహకారాన్ని అందించినప్పటికీ జగన్ ప్రభుత్వం తన సొంత నియోజకవర్గమైన పులివెందుల మినహా రాష్ట్రంలో వైద్య కళాశాల నిర్మాణం పూర్తి చేయలేకపోయిందని ఆమె విమర్శించారు. వాస్తవాలను మరుగుపరిచి కూటమి ప్రభుత్వంపై అవాస్తవ ఆరోపణ చేయడమే ఆపార్టీ నేతలు పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మంజూరు చేసిన వైద్య కళాశాల నిర్మాణానికి గత ప్రభుత్వం 4 75 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్టు ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. అయితే ఇక్కడ కళాశాల నిర్మాణం నిమిత్తం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని పేర్కొన్నారు. 2024 లో రాష్ట్రంలో టిడిపి బిజెపి జనసేన కోటం ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత సుమారు 75 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేసినట్లు తెలిపారు. విజయనగరం వైద్య కళాశాల నిమిత్తం 500 కోట్ల రూపాయలు గత ప్రభుత్వం మంజూరు చేయగా కేవలం 85 కోట్ల రూపాయలు మాత్రమే గత ప్రభుత్వం ఏం చేసింది అన్నారు. కూటమి ప్రభుత్వం 96 కోట్ల 30 లక్షల రూపాయలు ఈ కళాశాల నిర్మాణం నిమిత్తం ఖర్చు చేసిందన్నారు ఇదే విధంగా ఏలూరు నంద్యాల మచిలీపట్నం పాడేరు పిడుగురాళ్ల వైద్య కళాశాల నిర్మాణం పై జగన్ ప్రభుత్వం శ్రద్ధ వహించలేదన్నారు. ఎప్పటికైనా వైయస్సార్ కాంగ్రెస్ నేతలు ఇటువంటి అసంబద్ధ విమర్శలు ఆరోపణలు మానుకొని వాస్తవాలను గమనించాలని కోరారు. బిజెపి పట్టణ అధ్యక్షులు దుబాయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానిక మాజీ ఎమ్మెల్యే వాస్తవాలు గమనించకుండా వైద్య కళాశాల నిర్మాణం, పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంలో నిర్వహణ వంటి అంశాలపై అసత్య ప్రచారం మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు సిహెచ్ గంగాధర్ రావు, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఆర్ వి ఎల్ నారాయణ, ప్రధాన కార్యదర్శి కావ్య రెడ్డి, ఇమ్మంది బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి దేవస్థానం ట్రస్టు బోర్డు డైరెక్టర్ నాగేశ్వరరావుకు అభినందనలు



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 14:**వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం బోర్డు డైరెక్టర్ గా నియమితులైన మండలంలోని పెదపల్లకు చెందిన టిడిపి మండల ప్రధాన కార్యదర్శి సలాది నాగేశ్వరరావును ఆలమూరు కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు.మండల కేంద్రమైన ఆలమూరులో టిడిపి మండల అధ్యక్షులు ఈదల సత్తిబాబు ఆధ్వర్యంలో ఆదివారం నాగేశ్వరరావుకు సాలువలు కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. అలాగే ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## "దుర్గా ప్రసాద్"కు ప్రముఖులు పరామర్శలు

**కాట్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 14:**పితృవియోగంతో బాధపడుతున్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ సీఐటియు జిల్లా అధ్యక్షులు గుదే దుర్గా ప్రసాద్ ను వివిధ కార్మిక సంఘాల నాయకులు, అబిమానులు,మిత్రులు ఆదివారం పరామర్శించారు. తొలుత దివంగత కృష్ణమూర్తి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.పరామర్శించిన వారిలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సహకార సొసైటీల ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు యర్రంశెట్టి రామచంద్ర రావు,సీనియర్ జర్నలిస్ట్ జి బ్రహ్మాజీ,అడ్వకేట్ కన్నీడి వెంకట రమణ,సీఐటీయూ అల్ ఇండియా ఉపాధ్యాక్షులు జి బేబీరాణి,కాకినాడ సిఐటియు జిల్లా అధ్యక్షులు డి.శేషుబాబ్జి, నాయకులు మలక రమణ,పలివెల వీరబాబు,మేడిశెట్టి వెంకట రమణ, చంద్రమల్ల పద్మ,సురేష్ దుర్గా బాబు తదితరులున్నారు...

## ప్రధమ శ్రేణి శాఖా గ్రంధాలయంలో ఆదివారం వుయ్ లవ్ రీడింగ్.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 14.**తాడేపల్లిగూడెం ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో ఆదివారం వుయ్ లవ్ రీడింగ్ కార్యక్రమం నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి వై.వి. సాయిబాబా తెలిపారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ కే కొండలరావు పుస్తకాల ఎగ్జిబిషన్ మరియు విద్యార్థులకు పుస్తకాలు గురించి వివరాలు తెలుపుతూ కథల రూపంలో వివరించారు.గరికపాటి బాపయ్య శర్మ మాట్లాడుతూ నేషనల్ ఎనర్జీ కన్సర్వేషన్ డే ప్రాముఖ్యత, ఇంధన వనరులు ఉత్పత్తి ఇంధన పొదుపు యొక్క ఆవశ్యకత పౌరుల బాధ్యతలు వివరించారు.ఈ కార్యక్రమంలో వి.శ్రీనివాసరావు ,వి.లక్ష్మణరావు, ఏ.జనార్దన్,కె వి. సత్య ప్రకాష్, వి.రామాంజనేయులు, బాపూజీ రావు,కొండలరావు,పాఠకులు, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

## ఏ.పీ.ఈ.పి.డి.సి.ఎల్ ఆధ్వర్యంలో ఇంధన పొదుపు వారోత్సవాలు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 14.** ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు తాడేపల్లిగూడెం డివిజన్లో ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ కంపెనీ సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడునని సంస్థ తాడేపల్లిగూడెం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. నరసింహమూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా విద్యుత్ పొదుపు అవగాహన ర్యాలీలు జిల్లా ప్రధాన కేంద్రం మరియు డివిజన్ కేంద్రములలో నిర్వహించబడునని అన్నారు. డివిజన్ వ్యాప్తంగా విద్యుత్ పొదుపుపై పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ మరియు చిత్రలేఖన పోటీలు నిర్వహించబడును అని తెలిపారు.స్వయం సహాయక మహిళా బృందాల వారికి ఇంధన సంరక్షణ పద్ధతులు మరియు స్టార్ రేటింగ్ గృహ ఉపయోగకరణల ప్రయోజనాలపై అవగాహన కల్పించుట,విద్యుత్ పొదుపు ఆవశ్యకత మరియు నూతన సాంకేతిక విజ్ఞానము అనే అంశంపై నిష్ణాతులచే ఇంజినీరింగ్ కళాశాలలలో వర్క్ షాపులు నిర్వహిస్తామన్నారు. విద్యుత్ పొదుపు ఆవశ్యకత గురించి వినియోగదారులతో అన్ని విద్యుత్ కార్యాలయములయందు అవగాహన సదస్సులు నిర్వహించబడునున్నారు. విద్యుత్ పొదుపు పై అవగాహన కొరకు గ్రామీణ ప్రాంతాలలో జానపద కళాకారులు మరియు జన విజ్ఞాన వేదిక కార్యకర్తలతో ప్రదర్శనలు ఏర్పాటు చేయబడునున్నారు. విద్యుత్ పొదుపు ఆవశ్యకతపై పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు ఈనెల 20వ తేదీన బహుమతులు అందజేయబడునని ప్రకటనలు తెలియజేశారు.

# జనార్ధన స్వామిని దర్శించుకున్న ఈవో పి.వి.వి కామేశ్వరరావు దంపతులు




**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 14:**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరులో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత నవ జనార్ధన స్వామి ఆలయంలో కామేశ్వరరావు దంపతులు స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో కామేశ్వర దంపతులకు ఆలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు ఆలయ అర్చకులు ఖండవల్లి ప్రభాకరాచార్యులు,అంగర రంగాచార్యులు,సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం కామేశ్వరరావు దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కామేశ్వరరావు దంపతులకు పండితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు.

# హిందూస్తాన్ షిప్‌యార్డ్ 1984-85 బ్యాచ్ మీట్:

★ చిన్ననాటి స్నేహితుల అపూర్వ కలయికతో ఉత్సాహభరిత వేడుకలు



**ములగాడ, పెన్ పవర్, డిసెంబర్ 14 :**హిందూస్తాన్ షిప్‌యార్డ్‌కు చెందిన 1984–85 బ్యాచ్ పూర్వ విద్యార్థుల మీట్ ఘనంగా జరిగింది. చిన్ననాటి స్నేహితులు ఎన్నో ఏళ్ల తర్వా త ఒకే వేదికపై కలుసుకుని ఆనందోత్సాహాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అపూర్వ కలయికకు దేశంలోని వివిధ జిల్లాల నుంచే కా కుండా విదేశాల నుంచి కూడా పలువురు ప్రత్యేకంగా హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా విద్యాభ్యాసంలో తమకు మార్గనిర్దేశం చేసిన గురువులను ఘనంగా సత్కరించారు. అలాగే సంస్థలో సేవలందించి ఉద్యోగ విరమణ చేసిన సభ్యులను సన్మానించి వారి సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఈరోజే వివాహ వార్షికోత్సవం జరుపుకుంటున్న దం పతులకు పూలమాలలు వేసి కేక్ కటింగ్ నిర్వ హించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆటపాట లతో కార్యక్రమం మరింత ఉత్సాహంగా సాగిం ది. వివిధ పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ బహు మతులు అందజేశారు.
అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమానికి ముగింపు పలికారు. ఈ బ్యాచ్ మీట్ పాత జ్ఞాప కాలను తలపిస్తూ, స్నేహబంధాలను మరింత బలపరిచిన మధురానుభూతిగా నిలిచింది.

# సమాజంలో ప్రశాంతతకు భంగం కలిగిస్తే సహించేది లేదు

★ రౌడీషీటర్లకు మల్కాపురం సీ.ఐ గొలగాని అప్పారావు స్పష్టం




**ములగాడ, పెన్ పవర్, డిసెంబర్ 14 :**సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిం చే చర్యలను ఏమాత్రం సహించబోమని మల్కా పురం పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గొలగాని అప్పా రావు హెచ్చరించారు. చట్ట విరుద్ధ కార్యకలాపా లకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. ఆది వారం మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు స్టేషన్ ఎస్ఐ శ్రీనివాసరావుతో కలిసి సీఐ అప్పారావు కౌన్సెలింగ్ నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రౌడీషీటర్లు ఎలాంటి వివాదాల్లోనూ తలదూర్చ కుండా ప్రశాంతంగా జీవించాలని, సమాజంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా బాధ్యతా యుతంగా ప్రవర్తించాలని సూచించారు.ప్రశాంత జీవనం వైపు అడుగులు వేసే వారికి పోలీస్ శాఖ అన్ని వేళలా అండగా ఉంటుందని తెలి పారు. చట్టబద్ధంగా జీవిస్తూ సామాజిక బాధ్య తను గుర్తిస్తే, అది వారి భవిష్యత్తుకే కాకుండా వారి కుటుంబాలకు కూడా మేలు చేస్తుందన్నా రు.
ఈ కౌన్సెలింగ్ కార్యక్రమంలో పలువురు రౌడీషీటర్లు పాల్గొన్నారు.

# సోగ్గాడు "స్వర్ణోత్సవ" పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గణబాబు



**విశాఖ పశ్చిమ, టెన్ పవర్, డిసెంబర్ 14 :** తెలుగు సినిమా రంగంలో కలర్ చిత్రాల తొలి సూపర్ స్టార్, నటభూషణ్ శోభన్ బాబు నటించిన సూపర్ హిట్ చిత్రం సోగ్గాడు విడుదలై 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న స్వర్ణోత్సవ వేడుకల్లో భాగంగా రూపొందించిన సోగ్గాడు స్వర్ణోత్సవ పుస్తకంను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) ఘనంగా ఆవిష్కరించారు. విశాఖపట్నం, గోపాలపట్నంలో శోభన్ బాబు సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, రెండు తెలుగు రాష్ట్రాల కన్వీనర్ జె.త్రిమూర్తులు రూపొందించిన స్వర్ణోత్సవ పుస్తకాన్ని గణబాబు చేతుల మీదుగా అభిమానులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శోభన్ బాబు సేవా సంఘం సభ్యులు ముందుగా ప్రభుత్వ విప్ గణబాబును ఘనంగా సత్కరించారు.
ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ శోభన్ బాబు విలువలకు కట్టుబడి జీవించిన గొప్ప వ్యక్తి. ఆయన వ్యక్తిత్వం, నటనతో అనేకమందికి స్ఫూర్తిగా నిలిచారు. నేటి కళాకారులు ఆయన చూపిన బాటలో నడవాలి. తెలుగువారు ఉన్నంతవరకు శోభన్ బాబును ఎవరూ మర్చిపోలేరు. ముఖ్యంగా మహిళా అభిమానుల అపారమైన ప్రేమను సంపాదించిన నటుడు ఆయన. ఎన్నో కోట్లు ఆస్తులు ఉన్నప్పటికీ నిరాడంబరమైన జీవితం గడిపారు. సినిమాలకు దూరమైన తర్వాత కూడా ఆడంబరాలకు, సన్మానాలకు దూరంగా ప్రశాంతంగా జీవించిన గొప్ప యోగి" అని కొనియాడారు. అలాగే, గత రెండు దశాబ్దాలుగా శోభన్ బాబు సేవా సంఘం అధ్యక్షులు నందవరపు సోములు ఆధ్వర్యంలో నిరంతరంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని గణబాబు ఈ సందర్భంగా ప్రశంసించారు.
ఈ కార్యక్రమం శోభన్ బాబు సేవా సంఘం అధ్యక్షులు నందవరపు సోములు అధ్యక్షతన జరిగింది. ఇందులో సంఘ గౌరవ అధ్యక్షులు చందు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి గోరకల రామదాసు, తెలుగు రాష్ట్రాల కన్వీనర్ జె. త్రిమూర్తులు, గోరపల్లి బంగార్రాజు, కొంతం నూక రాజేశ్వరరావు, మిద్దె అప్పారావు, కొప్పిశెట్టి వెంకట్, ఎం. అప్పలనాయుడు, ముదపాక శివ, జే. నూకరత్నం, సాలాపు శ్రీనివాసరావు, కట్ట పెంటయ్య, రొంగలి సూరిబాబు, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొని శోభన్ బాబు జ్ఞాపకాలను స్మరించుకున్నారు. సోగ్గాడు స్వర్ణోత్సవ పుస్తకం ద్వారా శోభన్ బాబు సినీ ప్రస్థానం, ఆయన వ్యక్తిత్వం, అభిమానులతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసేలా ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.

# జీవీఎంసీ 90వ వార్డ్‌లో అభివృద్ధికి మరో అడుగు



కనకమహాలక్ష్మినగర్‌లో పార్కు నిర్మాణానికి శంకుస్థాపన

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 14 :** జీవీఎంసీ 90వ వార్డ్ అభివృద్ధి దిశగా మరింత ముందడుగు పడింది. కనక మహాలక్ష్మినగర్ మరియు పరిసర ప్రాంత ప్రజల దీర్ఘకాలిక కోరిక అయిన పార్కు నిర్మాణానికి నేడు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రజల విజ్ఞప్తికి వెంటనే స్పందించిన పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు సూచనల మేరకు, ఈ పార్కు నిర్మాణానికి సుమారు రూ. 13.47లక్షల జీవీఎంసీ నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో కనక మహాలక్ష్మినగర్‌లో ఆధునిక సదుపాయాలతో కూడిన పార్కు నిర్మాణం చేపట్టనున్నారు.

ఈ పార్కు శంకుస్థాపన కార్యక్రమాన్ని 90వ వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ స్వయంగా నిర్వహించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఈ పార్కు నిర్మాణం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేయించి, అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే గణబాబుకి అలాగే కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన కార్పొరేటర్ బొమ్మిడి రమణకి
కనకమహాలక్ష్మినగర్ అసోసియేషన్, కాకాని నగర్ అసోసియేషన్, విమాననగర్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనకమహాలక్ష్మినగర్ అసోసియేషన్ మాజీ కార్పొరేటర్ ఐ. గోపాలరావు, నాయుడు, రాంప్రసాద్, రూప్ సుందర్, సిద్ధరాజా భాస్కర్, వేణు, రామకృష్ణ, సురేష్ చౌదరి, సత్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు పోతల సతీష్, మురళీ, రమేష్, సుబ్రహ్మణ్యం, శ్రీను, స్థానికులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. 90వ వార్డ్‌లో సమస్యలకు చోటు లేకుండా, అభివృద్ధే లక్ష్యంగా ప్రజల సేవలో నిరంతరం ముందుకు సాగుతున్నామని కార్పొరేటర్ బొమ్మిడి రమణ తెలిపారు.

# ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్కు..

అధ్యక్ష, కార్యదర్శులుగా లోకేష్ కుమార్, నూకరాజు ఎన్నిక

**విశాఖపట్నం, పెన్ పవర్, డిసెంబర్ 14 :**
ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖ జిల్లా ఫోటోగ్రాఫర్స్ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించారు. ఈ ఎన్నికలను అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సత్యనారాయణరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. అధ్యక్షుడు, కార్యదర్శి పదవులకు ఎవరూ పోటీకి దిగకపోవడంతో, మొదటగా నామినేషన్లు దాఖలు చేసిన మట్టా లోకేష్ కుమార్ అధ్యక్షుడిగా, చల్లా నూకరాజు కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
ఎన్నికల అనంతరం ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల ఐక్యమత్యంతో సంఘాన్ని ముందుకు తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామని తెలిపారు. అసోసియేషన్‌లోని ప్రతి సభ్యుడికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.



ఏకగ్రీవంగా తమను ఎన్నుకున్నందుకు సంతోషం వ్యక్తం చేస్తూ, సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సభ్యులను ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్, స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వాల్మీకి నాగరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వైసిపి అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం

## వైసిపి రాష్ట్ర జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు సన్మానించిన 13 వ వార్డు నాయకులు

**విశాఖ తూర్పు,పెన్ పవర్, డిసెంబరు 14:**వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు పార్టీ రాష్ట్ర జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులను 13 వ వార్డు నుండి నియమించిన సందర్భంగా,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సత్యాల సాగరిక. రాష్ట్ర మహిళా కార్యదర్శి వనుము వరలక్ష్మి.జిల్లా మహిళా కార్యదర్శి నక్క అప్పలకొండ.జిల్లా క్రిస్టియన్ మైనారిటీ కార్యదర్శిగా కొండల విమల లను అభినందిస్తూ వారిని వార్డు అధ్యక్షుడు సత్యాల వెంకట ఆధ్వర్యంలో వార్డు కార్యాలయంలో ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో వార్డు పరిశీలకులు శ్రీనివాస్ పాత్రో,రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గూడపాటి విక్టర్ , సుక్కి సురేష్,కనకరాజు.నాని , ఎల్ పి నాయుడు. పాండ్రంకి శీను,కృష్ణంరాజు,బంగారు రాజు,మహేష్,రామకృష్ణ,బేగం, రాము,పోలరావు తదితరులు పాల్గొన్నారు .

# జోరు మట్టి తరలింపు పనులు...



**కాట్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 14**
కాట్రేనికోన మండల పరిధిలో ఉప్పూడి ప్రధాన రహదారిలో ఎటువంటి అనుమతులు లేకుండా సాగుతున్న మట్టి తరలింపు పనులను నిలుపుదల చేసినట్లు కాట్రేనికోన తహసిల్దార్ వి రవి కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు
ఉప్పూడిలో ఆదివారం ట్రాక్టర్ లతో మట్టిని తరలించి వరిచేనును మెరక చేస్తున్నారు,కాట్రేనికోన తహసిల్దార్ రవి కిరణ్ ఆదేశాల ప్రకారం రెవెన్యూ అధికారులు ఉప్పుడి సంఘటన స్థలానికి చేరుకొని మట్టి తవ్వకాన్ని నిలిపి వేయడం జరిగిందని ఆర్ఐ విశ్వనాధ్,గ్రామ రెవెన్యూ అధికారి రాము తెలిపారు.పనులు చేస్తున్న మట్టి ట్రాక్టర్ ను,జెసిబిని అదుపు లోకి తీసుకుని పోలీసులకు అప్పగించినట్లు రెవెన్యూ సిబ్బంది తెలిపారు...

# కేరళ, తమిళనాడుల్లో ఉప్పాడ మత్స్యకారులకు వారం రోజుల శిక్షణ

★ మత్స్య సంపదతో సుస్థిర ఆర్థికాభివృద్ధే లక్ష్యం
★ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో రెండు బృందాలుగా అధ్యయన పర్యటన

**ఉప్పాడ / కాకినాడ ,పెన్ పవర్, డిసెంబర్ 14:**
ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపర్చడం, మత్స్య సంపదతో సుస్థిర ఆర్థికాభివృద్ధి సాధించడం లక్ష్యంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రకటించిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా కేరళ,తమిళనాడు రాష్ట్రాల్లో అధ్యయనం,అవగాహన,శిక్షణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు.ఉప్పాడ, కాకినాడ తీర ప్రాంత మత్స్యకారులకు ఆధునిక సాంకేతికత ఆధారంగా లాభదాయకమైన పద్ధతులను పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ నెల 8వ తేదీన ఉప్పాడకు చెందిన మొత్తం 60 మంది మత్స్యకారులను రెండు బృందాలుగా తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు పంపారు. మూడు రోజుల పాటు రెండు రాష్ట్రాల్లో శిక్షణ తరగతులు నిర్వహించగా, మొత్తం వారం రోజుల అధ్యయన పర్యటన విజయవంతంగా ముగిసింది. తమిళనాడులో కేజ్ కల్చర్, రిఫ్ కల్చర్‌పై శిక్షణతమిళనాడు పర్యటనకు వెళ్లిన మొదటి బృందం చెన్నై సమీపంలోని లిమండపంలో ఉన్న సెంట్రల్ సాల్ట్ అండ్ మెరైన్ కెమికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ను సందర్శించింది. అక్కడ మెరైన్ నిపుణులు కృత్రిమ, సహజ పద్ధతుల్లో చేపల సాగు చేస్తున్న కేజ్ కల్చర్, రిఫ్ కల్చర్ విధానాలపై శిక్షణ ఇచ్చారు. సముద్ర జీవ వైవిధ్యాన్ని కాపాడేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వనరుల దీర్ఘకాలిక సంరక్షణకు అవసరమైన శాస్త్రీయ విధానాలను వివరించారు. అనంతరం విల్లిపురంలోని గోల్డెన్ మెరైన్ హార్వెస్ట్ హ్యాచరీని సందర్శించి చేపల గుడ్లు పొదిగించే ఆధునిక సాంకేతికతపై అధ్యయనం చేశారు. చెన్నై మెరినా బీచ్ సమీపంలోని అత్యాధునిక మౌలిక వసతులతో కూడిన చేపల మార్కెట్‌ను సందర్శించి కోల్డ్ స్టోరేజ్, గ్రేడింగ్, వేలం విధానం, వ్యర్థాల నిర్వహణ, సప్లయి చైన్ వ్యవస్థలపై అవగాహన పొందారు. ఈ విధానాల ద్వారా మత్స్యకారుల ఆదాయం ఎలా పెరుగుతుందనే అంశాన్ని ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.కేరళలో మోడల్ ఫిషింగ్ హార్బర్,వలల తయారీపై అధ్యయనంకేరళ పర్యటనలో భాగంగా రెండో బృందం నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ (ఎన్ ఐ పి హెచ్ టి)లో మూడు రోజులపాటు నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ పొందింది.వేటలో ఆధునిక సాంకేతికత వినియోగం, స్థిరమైన ఆదాయ మార్గాలు, ఆర్థికంగా లాభదాయకమైన పద్ధతులపై అవగాహన కల్పించారు. మునంబంలోని మోడల్ ఫిషింగ్ హార్బర్ను సందర్శించి ఆధునిక వలల తయారీ విధానం, నాణ్యతా ప్రమాణాలు, మార్కెటింగ్ వ్యవస్థలను అధ్యయనం చేశారు. అలాగే వివిధ రకాల చేపల హ్యాచరీలను సందర్శించి మత్స్య సంపద వృద్ధికి అనుసరిస్తున్న అధునాతన పద్ధతులను ప్రత్యక్షంగా చూశారు.ఈ శిక్షణా పర్యటనల ద్వారా ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులకు ఆధునిక సాంకేతికతతో మత్స్య సంపదను పెంచి ఆదాయం వృద్ధి చేసుకునే విధానాలపై సమగ్ర అవగాహన కలిగిందని అధికారులు తెలిపారు.

# వైఎస్సార్‌సీపీ పీఆర్ ప్రధాన కార్యదర్శి బుజ్జికి ఘన సత్కారం

★ మండల కన్వీనర్ తమ్మన ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు అభినందనల వెల్లువ



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 14:**వైఎస్సార్‌సీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మండలంలోని పెదపళ్లకు చెందిన నెక్కంటి వెంకట్రాయుడు (బుజ్జి)కి ఘన సత్కారం జరిగింది. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఆదివారం ప్రధాన కార్యదర్శి నెక్కంటి నివాసానికి చేరుకున్నారు. రాష్ట్ర స్థాయి పదవిని వరించిన బుజ్జికి మెమోంటోను బహుకరించి, పూలమాలలు వేసి శాలువ కప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాక్షించారు. రాష్ట్ర స్థాయి పదవిలో నియమించిన జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జగ్గిరెడ్డికి, మండల కన్వీనర్ తమ్మనకు, పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే రాష్ట్ర వైఎస్సార్‌సీపీ ఇంటలెక్చువల్ ఫోరం కార్యదర్శి కొడమంచిలి హరీష్, గ్రామ వైఎస్సార్‌సీపీ నేతలందరూ బుజ్జిని అభినందించారు. మాజీ సర్పంచ్ బుడ్డిగ వీర వెంకట్రావు, తమ్మన హరి, దొడ్డారపు సుబ్బారావు, గంటా శ్రీనివాసు, మేడపాటి లక్ష్మణరావు, అడబాల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com